ఫిర్యాదుదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి..!: జేసీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రతి సోమవారంతో పాటు.. మండల స్థాయిలో నిర్వహిస్తున్న "జగనన్నకు చెబుదాం", "స్పందన" కార్యక్రమంలో అర్జీదారులకు నాణ్యమైన సత్వర పరిష్కారం చూపాలని జిల్లా జేసీ గణేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జేసీ గణేష్ కుమార్ తోపాటు డిఆర్వో గంగాధర్ గౌడ్, ఎస్డీసి రామ్మోహన్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, డీఆర్డీఏ, డ్వామా పీడీలు ఆనంద్ నాయక్, యదుభూషన్ రెడ్డి, ఐసిడిఎస్ పీడిల శ్రీలక్ష్మీలు, హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ... ఫిర్యాదులకు అధికారులు క్షేత్రస్థాయి లో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 12, డిసెంబర్ 2023 — 8 పేజీలు

దళితుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

అన్నమయ్యజిల్లా కలెక్టరు గిరీష పి.ఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: దళితుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని జిల్లా కలెక్టరు గిరీష పి.ఎస్ అన్నారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా షెడ్యూల్ కులాల కార్పొరేషన్ ఆధ్వర్యంలో... జగనన్న దళిత సంపూర్ణ భూ హక్కు పథకం క్రింద 453 ఎస్సీ మహిళా రైతులకు ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసులుతో కలిసి సంపూర్ణ భూ హక్కు పత్రాలను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భూమి కొనుగోలు పథకం కింద భూములు ఇచ్చిన ఎస్సీ లబ్దిదారులకు పూర్తి భూ యాజమాన్య హక్కు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి "జగనన్న దళిత సంపూర్ణ భూ హక్కు పథకం" ప్రారంభించి అమలు చేయడం జరుగుతోందన్నారు. ఈ పథకం ద్వారా జిల్లా నందలి 453 మంది షెడ్యూల్ కులముల రైతులకు 567.20 ఎకరాలకు గాను రూ.193.57 లక్షలను మంజూరు చేసి ఎస్సీ మహిళా లబ్దిదారుల భూమిని తనఖా నుండి విడుదల చేసి వారికి లబ్ది చేకూర్చడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ... దళితుల అభివృద్ధికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి దళితులు అన్ని విధాలా అభివృద్ధి చెందేందుకు పాటుపడుతోందని... ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని దళితులందరూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులముల కార్యనిర్వాహక సంచాలకులు డాక్టర్ హెచ్ వెంకట సుబ్బయ్య, పాల్గొన్నారు.

మురికివాడలపై దృష్టి సారించాలి

కమిషనర్‌కు సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర వినతి

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరంలో ఇటీవల ప్రధాన కూడళ్ళు నిర్మాణం, సుందరీకరణ పనులు చేస్తున్న నగరపాలక సంస్థ కమిషనర్ సాయి ప్రవీణ్ చంద్‌నీ సిపిఐ పార్టీ తరపున అభినందిస్తూనే మురికివాడలలో, వర్షపు నీరు పోయేందుకు కాలువల పైన దృష్టి సాధించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర విజ్ఞప్తి చేశారు. హోచిమిన్ భవన్ యందు ఏర్పాటు విలేకరుల సమావేశంలో చంద్ర మాట్లాడుతూ చిన్నపాటి వర్షపు నీరు పోయేందుకు ఎన్జీవో కాలనీ,ఆర్టీసీ బస్టాండ్ చిన్న చౌకు, రామరాజు పల్లె తదితర ప్రాంతాలలో సరైన కాలువలు లేవని గుర్తు చేశారు. గోకుల్ లాడ్జి నుంచి కృష్ణ థియేటర్ వరకు నిర్మాణాలు తొలగించి నూతనంగా నిర్మిస్తున్న కాలువలు సెట్ బ్యాక్ వదలకుండానే నిర్మాణం చేస్తున్నారని రోడ్డు పూర్తయిన తర్వాత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నది అన్నారు. ఏడు రోడ్లు, గోకుల్ లాడ్జి, కృష్ణ థియేటర్, కోటిరెడ్డి సర్కిల్, మాచుపల్లి బస్టాండ్, మునిసిపల్ హై స్కూల్ ప్రధానమైనటువంటి కూడలలో నిర్మాణాల మూలంగా ఉదయము, సాయంత్రము విద్యా సంస్థలకు రాకపోకలకు ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాలు లేకపోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీనిపై నగరపాలక సంస్థ అధికారులు, ట్రాఫిక్ పోలీసు వారు సంయుక్తంగా నిర్ణయాలు తీసుకోకపోవడం మూలంగా ప్రత్యామ్నాయ సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో పాదచారులకు, వాహన దారులకు గంటల తరబడి ట్రాఫిక్ లోనే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని తెలిపారు. బుగ్గ వంక సుందరీ కరణ, తాగునీటి పనుల పైన, మురికివాడల అభివృద్ధి పైన దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి కేసీ.బాదుల్లా పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చిరునామా టీడీపీ

విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత చంద్రబాబు గత ప్రభుత్వంలో కులమతాలకు అతీతంగా ఎన్నో సంక్షేమాలను శ్రీకారం చుట్టి కార్పొరేషన్ లు,నిధులు,విధులు ఏర్పాటు చేసి,ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చంద్రబాబు చిరునామాగా నిలిచారని,నేడు జగన్ రెడ్డి పేదల పాలిట వరంగా ఉన్న సంక్షేమాలను స్వస్తి పలుకుతూ నిధులను నిర్వీర్యం చేసి పక్కదారి పట్టించి లబ్దిదారుల కుటుంబాలకు తీరని ద్రోహం చేసి శాపంగామారారని, తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి జగన్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ఆయన కలికిరి మండలం గుట్టపాలెం పంచాయతీ లోని పలు గ్రామాల్లో ఆయనకు ప్రజలు స్వాగతం పలికి సన్మానించారు. నల్లారి మాట్లాడుతూ జగన్ రెడ్డి పాదయాత్రలో నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించి, మద్యనిషేధం చేస్తానని, ఉద్యోగులకు సిపిఎస్ రద్దు, ప్రత్యేక హోదా, తెస్తానంటూ ఇచ్చిన హామీలు గాలి మాటలుగా మారాయని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రాగానే నిత్యావసరాలు తగ్గింపు, సరికొత్త సంక్షేమాలతో టీడీపీ చరిత్ర సృష్టించ బోతుందని కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు.

చంద్రబాబు వస్తారు.. రాష్ట్రాన్ని గాడిన పెడతారు: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి తిరిగి వచ్చి రాష్ట్రాన్ని గాడిన పెడతారని టిడిపి కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జి వి.ఎస్. అమీర్ బాబు, సీనియర్ నాయకులు అలంఖాన్ పల్లి లక్ష్మారెడ్డి, నాయకులు దుర్గాప్రసాద్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మన్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని 13వ డివిజన్లో ఆర్.ఎం.పి డాక్టర్ సుబ్బరాయుడు, బోగి రెడ్డి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గడపగడపకు తిరుగుతూ, ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ ఈ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు సేవలు అవసరమని వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మహిళలు బస్సుల్లో ఉచితంగా తిరిగే సౌకర్యాన్ని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కల్పిస్తుందని తెలిపారు. రైతులకు రూ.20 వేలు అందిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు యాక్ట్ ఉన్నట్లు, బీసీలకు కూడా యాక్ట్ వచ్చేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో 450 మంది బీసీలు వివిధ రకాలుగా హత్యలకు గురైనట్లు తెలిపారు. మినీ మహానాడులో ఆరు పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. రెండవ విడత మేనిఫెస్టో ప్రకటించే లోపు వైసీపీ ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలతో మా నాయకుడిని జైల్లో పెట్టి తాత్కాలికంగా ఆపగలిగారని తెలిపారు. ప్రజల కోసం జనవరిలో మరిన్ని పథకాలను ప్రకటిస్తారని చెప్పారు. కార్యక్రమంలో13 వ డివిజన్ ఇంచార్జ్ బోగి రెడ్డి ఓబుల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప నగర ఉపాధ్యక్షులు మరియు 15 వ డివిజన్ ఇంచార్జ్ కొండా సుబ్బయ్య, కడప నగర ఉపాధ్యక్షులు, మరియు ప్రముఖ న్యాయవాది లింగాల శివ శంకర్ రెడ్డి ,మాజీ వార్డు నంబర్ జయరాం రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కోవేల కుంట్ల శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ పిచ్చయ్య, రామరాజు పల్లె మాజీ ఎంపిటిసి వెంకటేష్ ,కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, 47 వడివిజన్ సీనియర్ నాయకులు వీరభద్రయ్య,46 డివిజన్ నాయకులు మురళీమోహన్, కడప నగర మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్,39 వ డివిజన్ నాయకులు ఇలియాస్, గౌస్ పీరు, రామాంజనేయ పురం చిన్న సుబ్బరాయుడు, పకీరు పల్లె గన్నేపాటి వెంకటరమణ,ఉక్కాయ పల్లె రాజన్న యాదవ్ ,మురళి యాదవ్,47 డివిజన్ నాయకులు ఆలమూరి ఈశ్వరయ్య నీటి సంఘం మాజీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్,

-3లో

సీఐ దాడిచేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలి : సీపీఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : అన్నమయ్య జిల్లా ఇన్చార్జి, కడప ఇంటెలిజెన్స్ సిఐ అనిల్ కుమార్‌ను కడపలోని తన సొంతింటిలో మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన మయూర గార్డెనియా హొటల్ యాజమాన్యం, సిబ్బంది వైసీపీ దుండగుల పై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకటశివ డిమాండ్ చేశారు. కడప నగరంలో రోజురోజుకు శాంతి భద్రతలు దిగజారుతున్నాయని చివరకు పోలీస్ అధికారులపైనే దాడులు చేసేటంత బరితెగింపు అధికార పార్టీ నేతల మాటున జరుగుతుండడం దారుణమన్నారు. వైసీపీ నేతల కనుసన్నల్లో అసాంఘిక, అరాచక శక్తులు, భూకబ్జాకోరులు పేట్రేగిపోతున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ఇంటెలిజెన్స్ సిఐ అనిల్ కుమార్ పై దాడి చేసి రెండు రోజులు అవుతున్నా తగు కేసులను నమోదు చేయడంలోనూ నిందితులను కఠినంగా శిక్షించడంలోనూ జిల్లా పోలీసు యంత్రాంగం వైఫల్యం చెందిందన్నారు. కడప నగరంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మూకుమ్మడి దాడి ఘటనకు సంబంధించిన నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పోలీసుల తీరుకు నిరసనగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

మున్సిపల్ కార్మికుల ఆందోళన

విశాలాంధ్ర-కడప రూరల్ : మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పైన ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర పిలుపులో భాగంగా సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టడం జరిగింది. ఈ ధర్నాని ఉద్దేశించి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష,కార్యదర్శులు వీరమల్లి నరసింహులు, తారక రామారావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాట ప్రకారం మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులు అందర్నీ పర్మనెంట్ చేయాలని, పర్మనెంట్ కార్మికులకి జిపిఎఫ్ ఖాతాలు, సరెండర్ లీవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఈశ్వరయ్య, కంచుపాటి జాన్, వెంకటాద్రి,బక్కరాజేష్, మహేంద్ర, పోతూ, అంజి పాల్గొన్నారు.

అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మండలం గండి క్షేత్రంలో నిర్వహించి శాశ్వత నిత్య అన్నదాన పథకానికి అనంతపురం నగరం సాయినగర్ మూడవ క్రాస్ వాస్తవ్యులు పద్మ వెంకట రమణ జ్ఞాపకార్థం అయన సతీమణి వెంకట సుబ్బమ్మ కుమారులు వెంకట శివరామ ప్రసాద్, రాజేష్ కుమార్ లు రూ. 1,00,116లు విరాళం అందజేశారు. వీరికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రంతో వేద ఆశీర్వచనం చేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణం పరిధిలోని పట్టాభి సీతారామ ఆలయంలో సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చివరి కార్తీక సోమవారం పురస్కరించుకుని సీనియర్ పాత్రికేయులు యేర్వ చిన్న సుబ్బరాయుడు కుటుంబ సభ్యుల సహకారంతో మాజీ ఎంపీ మా గుంట సుబ్బరామారెడ్డి పేరిట ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా సుబ్బరామారెడ్డి సేవలకు గుర్తుగా అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు సుబ్బరాయుడు ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమం లో అయ్యప్ప, శివ భక్తులు, సాధారణ భక్తులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ -భవిష్యత్‌కు గ్యారెంటీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఆర్.మాధవి, పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు కడప 26 డివిజన్ మాసాపేటలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ ఆధ్వర్యంలో బాబు షూరిటి-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిం చారు. అలాగే ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందజేసి బాబు షూరిటీ భవిష్యత్-గ్యారెంటీ టీడీపీ మేనిఫెస్టో గురించి తెలియపరుస్తూ రాబోయే 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రజల ఆశీర్వాదంతో గెలిచి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇవ్వబోయే హామీల పథకాల గురించి ప్రతి కుంటుబానికి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ కడప పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు చవల ముడి మౌనిక, 26,వ, డివిజన్ ఇంచార్జ్ చవల ముడి శంకరన్న, ఎస్సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొమ్మలపాటి సుబ్బారాయుడు, తెలుగు మహిళ నగర ఉపాధ్యక్షు రాలు పెయ్యాల ప్రణవతి, ఎస్సి సెల్ నగర ఉపాధ్య క్షుడు వంకేల ఆనంద్ రావు, 28వ యూనిట్ ఇంచార్జ రాఘవ, టి.ఎన్.ఎస్.ఎఫ్. కడప పార్ల మెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ విశ్వనాథ్, టి.ఎన్.ఎస్.ఎఫ్. నగర అధ్యక్షుడు అనిల్, ఎస్సి సెల్ నగర కార్యదర్శి బిల్లా నవీన్, ఎస్టీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి కానూరు నాగార్జున, ప్రతాప్, ఆనంద్, శ్రీకాంత్, కార్తిక్, కుమార్, బన్నీకన్న, చిట్టి, సుబ్బు, కరాటిరవి, చరణ్, హరిపెంచల్, గాయత్రీ, మీనా, జ్యోతి, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నాదేండ్ల మనోహర్ అరెస్ట్ అక్రమం

విశాలాంధ్ర-సిద్దవటం : జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల చైర్మన్ నాదెండ్ల మనోహర్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నా మని జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గ సమన్వయ కర్త అతికారి దినేష్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ టైకూన్ కూడలి సమస్యపై నిరసన తెలుపుటకు నాదెండ్ల మనోహర్ బయలుదేరగా పోలీసులు అడ్డుకోవడం అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక మన్నారు. అక్రమ అరెస్టులు చేయడం ఈ ప్రభుత్వానికి సిగ్గు చేటునన్నారు.జనసేన పార్టీ నాయకులు నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో శాంతియుతంగా ట్రాఫిక్ అంతరా యం కాకుండా నిరసన కార్యక్రమాన్ని చేపట్టుతామని ఎంత చెప్పిన పోలీసు ఉన్నతాధికారులు వినక అక్రమ అరెస్టులు చేయడం జరిగిందన్నారు. నాదెండ్ల గారిని అరెస్టు చేయడం చాలా దారుణమన్నారు.నాదెండ్ల మనో హర్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ వెంటనే విడుదల చేయాలని రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్ డిమాండ్ చేశారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు రెవెన్యూ గ్రామము నందు మరియు అట్లూరు క్రాస్ రోడ్ నందు ఎటువంటి ఆధారాలు లేకుండా ఎవరైనా ప్రభుత్వ భూములు గానీ స్థలాలు గాని ఆక్రమించిన ఎడల తాసిల్దార్ కార్యాలయం వారు హెచ్చరిక బోర్డు పెట్టిన తర్వాత అక్రమ కట్టడాలు నిర్మించిన ఎడల అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని ఇంచార్జ్ తహసిల్దార్ రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలో ని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఇళ్ల స్థలాలు గాని ఆక్రమించిన యెడల అట్టి వారిపై చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

ముగిసిన సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - వీరబల్లి : స్థానిక మండల ప్రజాపరిషత్ శభాభవనం లో సోమవరం ఉదయం 11గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం వరకు కొనసాగింది ఈ సమావేశం ఎంపీడీఓ మల్లీశ్వరి అధ్యక్షతన ప్రారంభమైంది. ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాద్ రెడ్డి మాట్లాడుతూ వివిధశాఖలకు సంబంధించిన అధికారులు ఆయా శాఖలకు సంబందించిన వివరాలను గతంలో చేసిన చేయబోయే పనులగురించి వివరించారు. ముక్యంగా వీరబల్లి మామిడి పంట గురించి గతంలో మామిడికాయలకు మంగు వచ్చింది రాబోయే మామిడి పంటకు మంగు వైరస్ లు రాకుండా ముందుజాగ్రత్తగా మామిడి రైతులకు అవగాహన కార్యక్రమాలు మండలంలోని అన్ని గ్రామాలల్లో పెడతామని ఉద్యానవనశాకకు సంబందించిన అధికారి తెలియచేసారు. ఉపాధి హామీ కి సంబంధించి ఏ పి ఓ మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ ఎంపీటీసీ లు సర్పంచులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను చూసి వైసీపీని ఆదరించండి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రభుత్వ సంక్షేమ పథకాలు చూసి వైకాపాను ఆదరించాలని, బడుగు, బలహీనవర్గాల, కులమతాలకు అతీతంగా వైకాపా అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు వాలంటీర్ల ద్వారా అందిస్తుందని, పథకాలు పొందిన ప్రతి లబ్దిదారులు వైకాపాను ఆదరించాలని, రాబోయే 2024ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ అభ్యర్ధులను గెలిపించాలని మండల అధ్యక్షులు చిలెకంపల్లె వీరనారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మల్లెపల్లె పంచాయతీలో ఆంధ్రప్రదేష్‌కు జగన్ మళ్లీ ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 2019లో ఎన్నికల్లో ఇచ్చిన హామీలల్లో భాగంగా ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో భాగంగా నవరత్నాల కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబానికి సంక్షేమపథకాలు అందాలనే ఇచ్చిన హామీల్లో భాగంగా ఈరోజు సంక్షేమపథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల జేఏసీ కన్వీనర్ రాజానాయుడు, మైదుకూరు మార్కెట్‌యార్డ్ చైర్మెన్ మన్నెంశంకర్‌రెడ్డి, సోమిరెడ్డిపల్లె సహకార పరపతిసంఘం చైర్మెన్ సుబ్బారెడ్డి, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, డిప్యూటి తహసీల్దార్ జాన్సన్, పంచాయతీ కార్యదర్శులు వెంకటరమణ, సచివాలయం సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కడపలో ఇంద్రధనస్సు కార్యక్రమం

విశాలాంధ్ర -కడప : కడప జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 10వ తేదీ నుండి 16వ తేదీ వరకు మిషన్ ఇంద్ర ధనస్సు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు తెలిపారు. మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని గర్భవతులు పుట్టిన బిడ్డ నుండి ఐదేళ్ల లోపు పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా ఇస్తామన్నారు. ముఖ్యముగా రోజువారి కార్మికులు డ్రాప్ అవుట్లు, లెఫ్ట్ అవుట్లు మొదలగు వారిపై ప్రత్యేక దృష్టి సారించి వారు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా ప్రభుత్వం ఉచితముగా మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో ఆరు రోజులపాటు వ్యాధి నిరోధక టీకాలను ఇస్తున్నట్లు వెల్లడించారు. గర్భవతులు మరియు పిల్లల తల్లిదండ్రు లు ఈ విషయాన్ని వ్యాధుల బారిన పడకుండా ఉండవలెనని సూచించారు.

నా స్థలాన్ని ఆక్రమించారంటూ పోలీసులకు తాసిల్దార్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని కల్పనాయుని చెరువు పంచాయతీ ముగిరెడ్డి గారి పలికి చెందిన బోమ్ము జనార్దన్ రెడ్డి గత 20 సంవత్సరాలుగా అనుభవిస్తున్న రెండు సెంట్లు స్థలంలో తను పశువులను కట్టేసుకుంటూ జీవనం సాగిస్తున్నాననీ. అదే గ్రామానికి చెందిన సర్పంచ్ మామ వెంకట్రాంరెడ్డి. మాజీ సర్పంచ్ వెంకటసుబ్బారెడ్డిలు (అన్నా తమ్ముడు) అక్కడ ఉన్న గ్రామకంఠాన్ని నా సొంత స్థలాన్ని ఆక్రమించుకొని చు ట్టూ కంచవేశారని స్థలంలోకి మమ్ములను రానీ కుండ దారి అడ్డగించారని ఫిర్యాదు చేశానని బాధితుడు జనార్దన్ రెడ్డి విలేకరులకు తెలిపారు.ఈ స్థలములో తన పెద్దల కాలం నుంచి తము పశువులను కట్టేసుకుంటూ ఉంటే మేము లేని టైం చూసుకొని వారు సలాం చుట్టూ ముళ్లకంచ వేసి ఈ స్థలం అంటూ ఏం చేస్తున్నారు తెలిపారు. తమ కు న్యాయం చేయాలంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డికి తెలియజేసిన తమకు న్యాయం జరగలేదని బాధితుడు విలేకరులు ఎదుట వాపోయాడు. సంబంధిత అధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు.

పంటలపై పందుల దాడి

విత్తనం వేసిన రోజే ఘటన

విశాలాంధ్ర -సుండుపల్లె : కరువు కాటకాలతో అల్లాడుతున్న రైతుల పంట పొలాలపై పందుల బెడద అధికంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుండుపల్లె మండలం మాచిరెడ్డి గారిపల్లి గ్రామపంచా యతీ మిట్టబిడికి చెందిన రైతు నాగరాజు నాయక్ కు చెందిన ఒక ఎకరా పొలాన్ని ఆదివారం రాత్రి పందుల గుంపు పడి ధ్వంసం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం 40 షేర్ల వేరుశనగ విత్తనాలను సుమారు 12000 రూపాయలు ఖర్చు చేసి సాగు చేశా నని తెలిపారు. రాత్రి అటవీ ప్రాంతం నుండి వచ్చిన పందుల గుంపు పడి పూర్తిగా నాశనం చేశాయని ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదనను వ్యక్తం చేశారు. అరె త్వరగా వర్షాలు పంటలు సాగు చేస్తున్నాము.పందుల బెడద నుండి రైతులను అటవీ శాఖ అధికారులు రక్షణ కల్పించాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

CHANGE OF NAME

I SHANAS BEGUM (OLD NAME) W/O SHAIK MAHABOOB SHAREEF. D.NO.4/31-1, UPSTAIR,RAVINDRA NAGAR, KADAPA CITY,YSR KADAPA DIST,AP.PASSPORT NO.L4077522. HERE CHANGE MY NAME AS **SHAIK SHAMSHAD BEGUM** (NEW NAME) W/O SHAIK MAHABOOB SHAREEF.

జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు షేక్ జాకీర్ హుస్సేన్ మృతి

విశాలాంధ్ర-పీలేరు: పట్టణానికి చెందిన సీనియర్ స్టాంప్ వెండర్ మరియు జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడాకారుడు షేక్ జాకీర్ హుస్సేన్ (60) ఆదివారం అర్ధరాత్రి మృతి చెందాడు. వీరు గత ఏడాదిగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. గత నాలుగు రోజుల నుండి తిరుపతి సిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు.మృతుడు జాకీర్ వాలీబాల్ జూనియర్స్ విభాగంలో జాతీయస్థాయిలో రాణిస్తున్నప్పుడు పీలేరు పట్టణానికి వాలీబాల్ క్రీడ మాతృ క్రీడగా వెలుగొందింది .వీరికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.ఇతని మృతికి సంతాపంగా సీనియర్ జర్నలిస్ట్ పఠాన్ జాకీర్, సామాజికవేత్త జానం గంగిరెడ్డి,క్రీడాకారులు మల్లెల మస్తాన్, డెకరేషన్ రమణ, ఆరిఫ్, అంజు, స్టాంప్ వెండర్ల సంఘం నాయకులు నరసింహారెడ్డి, షేక్ మస్తాన్ సాహెబ్, పి.వి రమణ, వి.చలపతి, భాస్కర్ రెడ్డి, పి.రామచంద్రయ్య,టి.లోకనాథం, ఎస్.సత్తార్, ఎస్.రజాక్, సురేంద్ర రెడ్డి, ఎం.జాఫర్, కే.సదాశివరెడ్డి, విశ్రాంత ఉపాధ్యా యుడు రామ్మూర్తి, స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, దస్తావేజుల లేఖరులు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

నాదెండ్ల మనోహర్ అరెస్ట్ అప్రజాస్వామికం

విశాలాంధ్ర-పీలేరు:-: పీలేరు వైకాపా నాయకులు విశాఖ ఎంపీ టివిఎస్ మూర్తి అక్రమ లే ఔట్ వేసి ప్రజలు తిరిగే రహదారి మూసేసి అపార్టుమెంట్లు నిర్మిస్తుంటే ప్రశ్నించిన జనసేన పొలిటికల్ ఆఫైర్ కమిటీ చైర్మెన్(%గౌరాజ%) నాదెండ్ల మనోహర్ ను పోలీసులు అరెస్ట్ చేయడం అసాంఘికమని,ఉమ్మడి చిత్తూరు జిల్లా: కార్యదర్శి కలప రవి జనసేన కార్యకర్తలతో సైనిక్ నగర్ తన స్వగృహం నందు నిరసన వ్యక్తం చేశారు.అక్రమంగా మా నాయకుడిని అరెస్ట్ చేయడం సమంజసం కాదని ఇలాంటి అరెస్ట్ లకు జనసేన కార్యకర్తలు భయపడేదిలేదని,వెంటనే మా నాయకులు నాదెండ్ల మనోహర్ ను విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు మండల అధ్యక్షులు మోహన్ కృష్ణ, కేవీ పల్లి మండల అధ్యక్షులు మహేష్, ఉపాధ్యక్షులు గురుమోహన్, ధన శేఖర, గజేంద్ర,పవన్,నవీన్, హరీష్, షఫీ, గాయత్రి, పూల ప్రభాకర్, యువత అధ్యక్షులు గౌస్ బాష, తదితరులు పాల్గొన్నారు.

వార్డు బాటలో సర్పంచ్ జీనత్ షఫీ

విశాలాంధ్ర-పీలేరు: వార్డు బాట కార్యక్రమంలో సర్పంచ్ జీనత్ షఫీ పాల్గొన్నారు.వార్డ్ బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ముందర పెద్ద కాలువ లో పేరుకు పోయిన చెత్త చెదారం, మురికి నీరు పారిశుధ్య కార్మికులచే శుభ్రం చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకట రెడ్డి పాల్గొన్నారు. అలాగే ఎర్రం రెడ్డి గుట్ట లో నీటి సరఫరా పైప్ లైన్ వేయడానికి సర్పంచ్ షేక్ జీనత్ షఫీ మరియు జడ్పిటిసి రత్నశేఖర్ రెడ్డి,,స్టేట్ మైనారిటీ జనరల్ సెక్రెటరీ హుమయూన్ ఈవో ప్రసాద్ రెడ్డి,శానిటరీ ఇన్స్పెక్టర్ రవి పాల్గొన్నారు.

కలప బండి స్వాధీనం

విశాలాంధ్ర-రామసముద్రం: అనుమతి లేకుండా అక్రమంగా చింత చెట్లు తరలిస్తుంటే స్వాధీనం చేసుకున్నట్లు వీఆర్వో రెహమాన్ తెలిపారు సోమవారం మండలంలోని పెద్దకురపల్లి పంచాయతీ తిరుమల రెడ్డి పల్లి గ్రామంలో కర్ణాటకకు చెందిన వ్యక్తి అనుమతి లేకుండాఅక్రమంగా చెట్లు నరకివేస్తుండగా సమాచారం రావాడముతో తహసిల్ దార్ దేవరజన్ ఆదేశాలమేరకు సంఘటన స్థలంకివెళ్ళి కేసునమోదు చేయనున్నట్లు తెలిపారు

వైస్ ఎంపిపిని సత్కరించిన శంకరానంద స్వామి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: కార్తీక మహోత్స వాల సందర్భంగా 4వ సోమ వారం వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి వెంకటరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని శ్రీపోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామిని వైసిపి యువ నాయకులు ఏకగ్రీవ సర్పంచ్ నాయని హరికృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు శంకరానంద స్వామి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసి భక్తులు రామిరెడ్డి ధ్వజారెడ్డి చేపట్టే అభివృద్ధి పనులు విజయం వైపు నడవాలని, 100 సంవత్స రాలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ప్రజలకు విలువైన సేవలు అందించాలని స్వామి శరగోపంతో ఆశీర్వదిం చారు. సర్పంచులు దార్ల చంద్రశేఖర్ (కె.బుదు గుంటపల్లి), కోటగుండ్ల గోపి (ఉల్లగట్టుపోడు), వైసిపి ప్రముఖ నాయకులు మల్లు కృష్ణారెడ్డి, కంచర్ల రమణారెడ్డి, మాజీ జెడ్పిటిసి పాలెపు శ్రీనివాసులు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ లెవెల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో పీలేరు విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పీలేరు: గౌరీబిదనూర్ లో జరిగినటువంటి కరాటే పోటీలలో పీలేరు కు చెందిన యోధా మార్షల్ ఆర్ట్ అకాడమీ నుంచి 8 విద్యార్థులు, రెండు విభాగాలు (కటా, ఫైట్) లో పాల్గొని అన్ని 16 విభాగాల్లో మొదటి మరియు రెండవ స్థానాన్ని దక్కించుకున్నారు.ఈ పోటీలలో కాశ్విక, వెన్నెల, రెడ్డి లహరి, జిఎస్ ఖాన్, మొహమ్మద్ ఉమర్, వికాస్, హితేష్ మరియు పూర్ణచంద్ పాల్గొన్నారు.

.. రాష్ట్రాన్ని గాడిన పెడతారు

(మొదటి పేజీ తరువాయి) బీసీ సెల్ కడప నగర ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్,రవి శంకర్ యాదవ్, కృష్ణయ్య యాదవ్,15 వ డివిజన్ సీనియర్ నాయకులు శివానందపురం వెంకటేష్, మాజీ ఎంపీటీసీ కుమారుడు మురళీమోహన్, మాజీ వార్డ్ నెంబర్ ఊటుకూరు వెంకటసుబ్బయ్య, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ,6 వ డివిజన్ కొండాయ పల్లె తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిళ్ళ శివ, ఇప్పర్ల నాగేంద్ర నాయుడు, శేషయ్య నాయుడు, ఎన్టీఆర్ వీరాభిమాని రామానాయుడు, రామసుబ్బయ్య నాయుడు,11 వ డివిజన్ ఇంచార్జ్ దేరంగుల శివ, అలంకను పల్లె గంధం లక్ష్మణుడు, మహిళా నాయకురాలు బీదోళ్ళ స్వర్ణలత, తాటగిరి నిర్మల, చిప్పగిరి మీనాక్షి,మల్లేశ్వరి, అరుణ, దేవి, అమరావతి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నగర అనుబంధ సంఘాల అధ్యక్షులు, క్లస్టర్లు, యూనిట్, డివిజన్ ఇన్చార్జులు వార్డు అధ్యక్షులు నగర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు.

శశి ఆర్థో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు ఆరోగ్యశ్రీ కేటాయింపు

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరు పట్టణంలోని తిరుపతి రోడ్డులోని విశాల ఆహ్లాదకరమైన వాతావరణంలో శశి ఆర్థో మరియు మల్టీస్పెషల్టి హాస్పిటల్ కు ఆరోగ్యశ్రీ కేటాయించడం జరిగిందని ప్రముఖ వైద్యులు గోల్డ్ మెడలిస్ట్,ఎముకులు, కీళ్లు,నరముల, వైద్య నిపుణులు కీళ్ల మార్పిడి మరియు వెన్నెముక వైద్య నిపుణులు పాలిట్రామ అండ్ డి ఫార్మిటి కరెక్షన్ స్పెషలిస్ట్ డాక్టర్ బి శశి భూషణ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ హాస్పిటల్ కు ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కేటాయించడం జరిగిందని అందుబాటులో కూడ ఉందని ప్రభుత్వ ఉద్యోగులకు, మరియు తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని ఆయన తెలిపారు. శశి ఆర్థో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఆర్థోపెడిక్, ట్రామా కేర్, జనరల్ సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, యూరాలజీ, గైనకాలజీ భాగం, జనరల్ మెడిసిన్, ఎమర్జెన్సీ కేర్, ఇ ఎస్ టీ, న్యూరాలజీ విభాగం, చర్మవ్యాధుల విభాగం,దంత వైద్య విభాగం, ఫిజియోథెరపీ విభాగం అన్ని రకాల చికిత్సలు అత్యవసర సమయాల్లో కూడా చేయబడునని తెలిపారు. శశి ఆర్థో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు ఆరోగ్యశ్రీ కేటాయించినందుకు పట్టణంలోని ప్రముఖులు, మిత్రులు, ఇతర డాక్టర్లు, డాక్టర్ శశి భూషణ్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

వ్యక్తిపై హత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లి రెడ్డీస్ కాలనీ లో వుండే మల్లికార్జున రెడ్డి(45)కు, స్థానిక కురవంకకు చెందిన వంశీధర్ రెడ్డికి డబ్బు విషయమై స్థానిక బ్రహ్మంగారి గుడి వద్ద సోమవారం గొడవ జరిగింది. ఈ గొడవలో వంశీధరరెడ్డి కత్తితో మల్లికార్జున రెడ్డిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. మదనపల్లెలో కలకలంరెడ్డి ఘటనకు సంబం ధించి ఒకటవ పట్టణ పోలీసుల కథనం ఇలా ఉంది. మదనపల్లి రెడ్డీస్ కాలనీలో వుండే మల్లికార్జున రెడ్డి(45), స్థానిక కురవంకకు చెందిన వంశీధర్ రెడ్డి డబ్బు విషయమై స్థానిక బ్రహ్మంగారి గుడి వద్ద ఘర్షణ పడ్డారు. ఇంకొకటి వస్తారా స్థాయికి చేరడంతో వంశీధర్ రెడ్డి వెంట తెచ్చుకున్న కత్తితో మల్లికార్జున రెడ్డి గొంతులోకి పొడచి హత్యాయత్నంకు పాల్పడ్డాడు. స్థానికులు గమనించి బాధితున్ని చికిత్స నిమిత్తం హుటాహుటిన స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించడంతో డాక్టర్లు పరీక్షించి మల్లికా ర్జున రెడ్డికి మెరుగైన వైద్య చికిత్సలు అందిం చడంతో ప్రాణాపాయం తప్పింది. అయితే కత్తి గొంతులోకి స్వచుకుపోవడంతో మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ల సలహా మేరకు కుటుంబీకులు వెంటనే అతన్ని తిరు పతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఘట నపై 1టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగఅవకాశాలు

విశాలాంధ్ర-కడప : కడప నగర శివారులోని ప్రభుత్వ వైద్య కళాశాల రిమ్స్‌లో క్లినికల్ మరియు నాన్ క్లినికల్ విభాగములు సీనియర్ రెసిడెన్స్ నియామకం కోసం వాక్ ఇన్ ఇంటర్వ్యూ జరుగుతుందని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సురేఖ పేర్కొన్నారు. వివరాల కోసం దయచేసి వెబ్సైట్లో సందర్శించండి కడప డాట్ ఏపీ డాట్ జీవోవి డాట్ ఇన్ ఇంటర్వ్యూ తేదీ 15.12. 2023 పేర్కొన్నారు.

సమస్యలపై అధికారులు స్పందించి పరిష్కరించాలి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : మండల సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన సమస్యలపై మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కృషి చేయాలని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో సభ భవనంలో మండల సమావేశం ఎంపీపీ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా శాఖల వారీగా సమస్యలపై ఆయన ఆరా తీశారు.కరువు మండలంగా లక్కిరెడ్డిపల్లి మండలాన్ని ప్రకటించడంతో జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలికి 150 పని దినాలు కల్పించేలా చొరవ చూపాలన్నారు. జడ్పిటిసి రమాదేవి,మార్కెట్ యార్డ్ చైర్మెన్ విశ్వనాథ రెడ్డి,ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఉపాధి ద్వారా హౌసింగ్ లబ్ధిదారులకు చెల్లించే బిల్లులు అలసత్వం చేయకుండా చెల్లించేలా చూడాలని కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్ సూచించారు. రైతులకు సంబంధించి ఎరువులు, పురుగు మందులు రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉండేలా చూడాలని సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. అసైన్మెంట్ కి సంబంధించి 262 మంది కి 464 కి పంపించాము. అనంతపురం గ్రామంకు సంబంధించి రీ సర్వే జరిగి ఆరు నెలలు అవుతున్న పాస్ బుక్ లో పంపిణీ చేయకుండా అపమని, అందులో భూములు వ్యత్యాసం ఉన్నందున ఇప్పటివరకు సరి చేయకుండా ఉండడం పై ఉప మండల అధ్యక్షుడు మండిపడ్డారు. రెండవ అసైన్మెంట్ జనవరి 10లోపు పూర్తి చేయాల్సి ఉన్న ఇంతవరకు గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రీ సర్వే జరిగిన గ్రామాలలో తక్కువ ఎక్కువ పడిన భూముల వివరాలను సరిచేయాలనీ డిప్యూటీ తాసిల్దార్ రెడ్డన్నకు సభ్యులు సూచించారు. జగనన్న రైతు నేస్తం ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు 15 రోజుల్లోపు నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి,విద్యుత్ సరఫరాను అందించడం జరుగుతుందని ట్రాన్స్కో ఏ.ఈ తెలిపారు. పులివెందుల తరహాలో రాయచోటి నియోజకవర్గం లో రైతులకు ట్రాన్స్ ఫార్మర్ లు అందించడం ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఘనత అని ఎంపీపీ సుదర్శన్ రెడ్డి అన్నారు. ఉద్యాన శాఖ లో భాగంగా పూల మొక్కలు నాటుకుని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించడానికి నివేదికలు ప్రభుత్వానికి పంపించామనీ ఉద్యాన శాఖ అధికారి నాగమణి తెలిపారు. కలెక్షన్ సెంటర్స్లు, కోల్డ్ రూమ్స్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పురుగు మందులు రైతులకు అందుబాటులో ఉంచడానికి ప్రయత్నిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణారెడ్డి, ది లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ రాజారెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్ సుబ్బరాజు , సర్పంచులు గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి,రమణయ్య, నాగిరెడ్డి, బాబు,డిప్యూటీ తాసిల్దార్ రెడ్డన్న,పి ఆర్ ఏ ఈ సుబ్రహ్మణ్యం, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ కిషోర్, వ్యవసాయ అధికారి రమేష్ బాబు, యి.వో.పి ఆర్ డి పట్నాయక్, ట్రాన్స్కో ఏ.ఈ.రంగనాథ్, ఉద్యాన శాఖ అధికారి నాగమణి,హౌసింగ్ ఏ.ఈ. జనార్ధన్, ఏ.పి.వో.నిరంజన్,కోసంపేట పి. హెచ్చి వైద్యులు సిద్దయ్య, అధికారులు, పంచాయితీ కార్యదర్శులు,పాల్గొన్నారు.

నాణ్యత లేకుండా నగర అభివృద్ధి పనులు

25న సీఎంతో ప్రారంభోత్సవానికి అధికారుల ఉత్సాహం: కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత లేకుండా జరుగుతున్నాయని, ముఖ్యమంత్రితో డిసెంబర్ ఆఖరున ప్రారంభించాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కృష్ణ థియేటర్ వద్ద క్షేత్రస్థాయిలో పరిశీలించి, విలేకరుల సమావేశంలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 351, మునిసిపల్ శాఖ, తేదీ 6-7- 2021, ప్రకారము కడపలో అంబేద్కర్ సర్కిల్ నుండి వై. జంక్షన్ వరకు రూ.61.96 కోట్లు, కృష్ణా సర్కిల్ నుండి దేవుని కడప వరకు రూ.100.51 కోట్లు మాసాపేట సర్కిల్ నుండి పాత బైపాస్ (బళ్ళారి రోడ్డు) వరకు రూ.69.20 కోట్లు, అన్నమయ్య సర్కిల్ నుండి గోకుల్ సర్కిల్ వరకు రూ.73.84 కోట్లు మంజూరు చేశారు. అదేవిధంగా కడప రహదారులు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ వారి 8-9-2023 ప్రకటన మేరకు కడప నగరంలో రోడ్ల నిర్మాణాలు మరియు ఏడు ఉప పనులకు రూ.802 లక్షల రూపాయలు టెండర్ పిలిచారు మొత్తంగా రూ.1107.51 కోట్లు కడప నగర రోడ్లు భూసేకరణ, స్ట్రక్చర్ నష్టపరిహారము, సివిల్ వర్క్ పనులు, ఫుట్ పాత్, సెంట్రల్ మీడియన్ పనులకు పైన తెలిపిన నిధులు విడుదలయ్యాయి. అయితే ఈ పనులు చాలా వేగంగా, నాసిరకంగా సిమెంటులో ఇసుక ఎక్కువ కలుపుతూ, వాటర్ క్యూరింగ్ సరిగా చేయకుండా, నిబంధనలు పాటించకుండా కేవలం ముఖ్యమంత్రి మెప్పు పొందడానికి, ముఖ్యమంత్రి డిసెంబర్లో ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తుంది. నిర్మాణ పనుల్లో నిబంధనలు పాటిస్తూ, వాటర్ క్యూరింగ్ కు తగినన్ని రోజులు కేటాయిస్తూ ప్రజాధనాన్ని కాంట్రాక్టర్లకు వరం కాకుండా నాణ్యతగా చేపట్టాలని, ముఖ్యమంత్రి ప్రారంభోత్సవంతో సంబంధం లేకుండా, నాణ్యతతో పూర్తి చేయాలని నగర కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. శాంతిభద్రతలు క్షీణించాయి నగరంలో శనివారం రాత్రి ఇంటిలిజెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అనీల్‌పై దాడి నగరంలోని ప్రజలను భయభ్రాంతులను చేసింది. ఒక ఉన్నతమైన పోలీస్ అధికారికే రక్షణ లేనప్పుడు సామాన్యానికి ఎలా రక్షణ వస్తుందని ప్రజలు భయపడుతున్నారు. కావున జిల్లా పోలీసు అధికారులు ఈ చర్యపై తీవ్రంగా స్పందించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు శాంతిభద్రతలపై నమ్మకం కలిగించాలని ఈ సందర్భంగా పోలీస్ డిపార్ట్మెంట్కు నగర కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, రాష్ట్ర లేబర్ సెల్ అధ్యక్షులు పుల్లయ్య, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఖాదర్ ఖాన్, ఎన్.ఎస్.యు.ఐ. జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు చిన్న కుల్లాయప్ప, మాజీ కార్పొరేటర్ రంతుల్లా ఖాన్, సమాచార హక్కు చట్టం జిల్లా ఉపాధ్యక్షులు షామీర్, ఆనంద్ పాల్గొన్నారు.

ఆడదాం ఆంధ్ర కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-రామాపురం.: ఈనెల 15 నుంచి మండలంలో ఫిబ్రవరి రెండు వరకు జరిగే ఆడదాం ఆంధ్ర కిట్లను గ్రామ సర్పంచులకు పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ జనార్దన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కర్నపు విశ్వనాథ్ రెడ్డి. సర్పంచుల సంఘం అధ్యక్షులు అయోధ్య పురం నాగభూషన్ రెడ్డి లు సర్పంచులకు ఆడదాం ఆంధ్ర కిట్లను పంపిణీ చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులకు పంచాయతీ సెక్రెటరీలకు ఆంధ్ర ఆడదాం అనే కార్యక్రమం పై సోమవారం సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో సచివాలయ పరిధిలో ఈనెల 15 నుంచి ఫిబ్రవరి 2 వరకు జరిగే ఆడదాం ఆంధ్ర క్రీడలు కార్యక్రమం జరుగుతాయి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఐదు రకాల సంబంధించిన క్రీడలు క్రికెట్. వాలీబాల్. కోకో. కబాడీ. బ్యాట్మింటన్ డబుల్స్ టీములు సంబంధించి క్రికెట్ 32 మంది. బ్యాట్మెంటన్ 4 మంది ఖో ఖో.32మంది. వాలీబాల్ 24 మంది కబడ్డీ 24 మందినీ ఏర్పాటు చేస్తారన్నారు. గ్రామస్థాయిలో గెలిచిన వారికి మండల స్థాయిలో అనంతరం నియోజకవర్గస్థాయిలో క్రీడలు నిర్వహిస్తారన్నారు .ఈ క్రీడల్లో మంచి క్రీడాకారులు గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హైదర్ వల్లి. ఈవోపీఆర్డి ఉషారాణి. పాల్గొన్నారు.

కాంబోజి రామలక్ష్మమ్మ నేత్రదానం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం కడప రోడ్ లోని కాంబోజి రామలక్ష్మమ్మ (72 సంవత్సరాలు) సోమవారం మరణిం చడంతో ఆమె కుమారులు గంగిశెట్టి, వెంకటరమణ, సుబ్రహ్మ ణ్యం, కోడళ్ళు లక్ష్మీదేవి, శ్రీలక్ష్మి,కుమార్తె గంగాభవాని, అల్లుడు సుబ్రహ్మణ్యం లు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడంతో మృతురాలు స్వగృహం నందు పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపినట్లు రాజు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నేత్రదానం మహా పుణ్యకార్యం అని, మరణించిన కూడా ఈ లోకాన్ని చూసే బృహత్కార్యం అని కావున బంధువులు లేదా సన్నిహితులు మరణించినప్పుడు 9966509 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లు అయితే మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు ఇద్దరు అంధుల కు దానం చేసి అంధత్వంతో బాధపడుతున్న వారికి ఈ లోకాన్ని చూపించడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులను బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం అభినందించారు.

జాబు కావాలంటే బాబు రావాలి టీడీపీ ఇంచార్జి భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర - మైలవరం : రాష్ట్రములోని నిరుద్యోగ యువతకు జాబు కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని జమ్మలమడుగు టీడీపీ ఇంచార్జి భూపేష్ రాష్ట్ర టీడీపీ కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి అన్నారు. కార్తీక మాసం నాలుగో సోమవారం సందర్భంగా మండలంలోని ఆగేస్వేశ్వర స్వామి కోనలో వెలసిన శివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా టీడీపీ నేతలు భూపేష్, రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి మళ్ళీ సీఎం చంద్రబాబు కావాలని శివాలయం లో పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ జమ్మలమడుగు ఎమ్మెల్యే గా భూపేష్ రెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని నియోజకవర్గం ప్రజలను కోరారు. ఈ పూజ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, చిన్నపసుల శ్రీనివాస్ రెడ్డి, సుబ్బరాజా, ఖదీర్ పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచని జ్యోతి దేవాలయాలం

విశాలాంధ్ర- సిద్దవటం : సిద్దవటం మండలం జ్యోతి గ్రామపంచాయతీ పెన్నా నది తీర ప్రాంతాన వెలసి ఉన్న శ్రీశైలం దక్షిణ ముఖద్వారం సిద్దేశ్వర శివపార్వతుల శివాలయం అభివృద్ధికి భక్తులుఇచ్చే హుండీ కానుకలు వస్తున్న ఆలయం అభివృద్ధి చెందలేదని గ్రామస్తులు మండిపడ్డారు. శ్రీశైల దేవస్థానం వారు ఏడాదికి ఒకసారి వచ్చి శివపార్వతి కళ్యాణం చేసి వెళ్లిపోతారని ఆలయం అభివృద్ధి గురించి పట్టించుకోవడంలేదని కార్తీక మాసాలలో, శివరాత్రిలో వచ్చిన భక్తులకు అన్ని వసతులు గ్రామస్తులమే చూసుకుంటున్నామని శ్రీశైలం దేవస్థానం వారు ఆలయ అభివృద్ధి పై శ్రద్ధ చూపలేదని గ్రామస్తులు మండిపడ్డారు.

వైభవంగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణోత్సవం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కార్తీక మహోత్స వాల సందర్భం గా వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముప్పాల హేమన వర్మ, సతీమణి లలితవర్మ కుటుంబ ఆధ్వర్యంలో కార్తీక మహోత్సవం నాలుగవ సోమవారం శ్రీరామాలమ్మ మహా పుణ్యక్షేత్రం వద్ద పార్వతి పరమేశ్వర స్వాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకుని గుడి చుట్టూ ప్రత్యేక ప్రదక్షణలు చేసి భక్తిని చాటు కున్నారు. దీపాలు వెలిగించి ప్రదర్శనలు చేశారు. కార్తీక వన భోజన మహోత్సవం వైభవంగా జరిగింది. శ్రీ రామాలమ్మ మహా పుణ్యక్షేత్రం గుడి ప్రాంగణంలో కలసి వనభోజనాలు చేశారు. చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి పార్వతి పరమేశ్వరుల స్వాముల కళ్యాణోత్సవంలో పాల్గొ న్నారు. యువ నాయకులు సాయి కంప్యూటర్ అధినేత కంపరాజు నాగేంద్రరాజు, మహిళలు పాల్గొన్నారు.

అంధుల ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం కచేరీ రోడ్ లోని వీర అంధుల ఆశ్రమం యందు కీర్తి శేషులు శ్రీమతి మంజుల. ప్రమీల గారి మొదటి వర్ధంతి సందర్భంగా భర్త కుళ్లాయప్ప, కుమారులు నాగముణీంద్ర, కులశేఖర కుటుంబ సభ్యుల చేతుల మీదుగా అన్నదాన కార్యక్ర మం చేశారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు అనిమేల రామమోహన్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళాలు అందజేత

విశాలాంధ్ర -సుండుపల్లె : ఆలయ అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదని చింతలయ్య గారి పల్లి గ్రామస్తులు తెలిపారు. సోమవారం మండలంలోని తుమ్మ సముద్రం గ్రామపంచాయతీ చింతలయ్య గారి పల్లి శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన దాత గోనగుంట్ల వెంకటేశ్వర్లు నాయుడు రూ. 101,116 వేల రూపాయలు నగదును ఆలయ అభివృద్ధికి అందజేశారు. అలాగే బి. వెంకటేశ్వర్లు నాయుడు రూ. 1లక్ష, రాజంపేటకు చెందిన మేడా విజయ శేఖర్ రెడ్డి రూ. 1లక్ష, రాయవరం కు చెందిన రఫిక్ రూ. 50వేలు, మాలెపాటి స్వప్న రూ.50 వేలు, ఆదినారాయణ నాయుడు రూ.50 వేలు,మల్లికార్జున రాజు రూ.25 వేలు, తిమ్మసముద్రం కు చెందిన తాతినేని శివ కుమార్ నాయుడు, మరికొంతమంది దాతలు ఆలయ అభివృద్ధికి ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని గ్రామస్తులు తెలియజేశారు. దాతల సహకారం వలన పురాతన ఆలయానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు పనులు ప్రారంభించామన్నారు.

బస్సుయాత్ర విజయవంతంపై ఎమ్మెల్యే హర్షం

విశాలాంధ్ర-చెన్నూరు : చెన్నూరులో ఆదివారం జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర విజయ వంతంపై కమలాపురం ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి హర్షం వ్యక్తంచేశారు. సోమవారం స్థానిక ఎంపీపీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి దోహదపడ్డాయని వారు రాజకీయంగా ఎదిగేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నామినేటెడ్ పదవులు ఇచ్చి రాజకీయంగా ఉన్నత స్థాయికి చేర్చారన్నారు. అలాగే రాష్ట్రంలో వందకు పైగా బస్సు యాత్రలు నిర్వహించడం జరిగిందని చెన్నూరులో జరిగిన బస్సు యాత్ర విజయవంతంపై ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తండోపతండాలుగా కదిలిరావడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రజల అండ మరువలేనిదని అలాగే చెన్నూరు పేరు కూడా మారుమ్రోగిందన్నారు. కులాలకు అతీతంగా పదవులు కల్పించి అన్ని కులాల అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఉదాహరణకు చెన్నూరులో సొసైటీ ప్రెసిడెంట్‌గా బీసీ కులానికి చెందిన వ్యక్తికి ఇవ్వడం చేనేత స్టేట్ డైరెక్టర్‌గా రామనపల్లెకు చెందిన బీసీ కులానికి ఇవ్వడం నిదర్శనమన్నారు. కావున దైవ కృప లేనిదే ఏదీ జరగదని 2024లో కూడా మనందరం జగన్ మోహన్‌రెడ్డికే ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు అల్లి శ్రీరామమూర్తి, కోఆప్షన్ మెంబర్ వారిష్, బీసీ యువ నాయకులు నిత్యపూజయ్య, మైనార్టీ నాయకులు అన్వర్ హుసేన్, అబ్దుల్ రబ్, సాధు విజయ్‌కుమార్, సర్పంచ్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో ఏపీ ఆదర్శం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మైలవరం : సంక్షేమ పథకాల అమలులో దేశానికి ఆంధ్రప్రదేశ్ ఆదర్శం అని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మండల అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి, నేత చెన్నకేశవ అన్నారు. సోమవారం సాయం త్రం మండలంలోని వద్దిరాల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపిపి, చెన్నకేశవ రెడ్డి మాట్లాడు తూ సంక్షేమ పథకాలు ఇంటింటికే వచ్చి అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడం వలన దేశానికె ఆదర్శం గా నిలిచిం దని ఆ ఘనత సీఎం జగన్ కె దక్కుతుందని పేర్కొన్నారు. గాలేరు నగరి సుజల స్రవంతి కాలువకు నీరు విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యే, ఎంపీ కి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి, చెన్నకేశవ రెడ్డి, జిల్లా వైసీపీ కార్యదర్శి మహేశ్వర రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణ రెడ్డి,రామాంజినేయులు, వినయ్ కుమార్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,వెంకట కృష్ణయ్య గౌడ్,జడ్పీటీసీ మహాలక్ష్మి,సర్పంచ్ జయశ్రీ, గొల్లపల్లి హుస్సేన్ రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, సుబ్బనరసయ్య, లక్ష్మీనారాయణ,జంగం రెడ్డి, నరసయ్య, శివ ప్రసాద్ రెడ్డి, వసంత్, మునిరెడ్డి వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర- సిద్దవటం : మండల కేంద్ర మైన సిద్దవటం క్రాస్ రోడ్ వద్ద భక్తులకు అన్నదాన ఏర్పాటు చేశామని షేక్ మస్తాన్ సలీం ఖలీఫా సుబ్ర హ్మణ్యం శేషారెడ్డి వెంకటయ్య వెంకటసుబ్బయ్యలు వీరి ఆధ్వ ర్యంలో నాలుగవ కార్తిక మాసం ముగించుకున్న సందర్భంగా భక్తులకు ఎటువంటి అన్నానికి ఇబ్బంది పడకుండా ఉండేం దుకు అన్నదాన కార్యక్రమం బాత్రూంలో ఏర్పాటు చేశామని వాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి వారి విరుగురు మాట్లాడుతూ కార్తీక మాసాలు ముగించుకొని 4వ కార్తీక మాసం పురస్కరించుకొని భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనడంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం అలాగే నిత్య స్వామి వంతాడు పల్లె గ్రామం నుంచి 14 కిలోమీటర్లు ఉండ దంతో భక్తులు అన్నవరానికి ఇబ్బందులు పడకుండా ఉండేం దుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని వారు పేర్కొన్నారు. ప్రతి సోమవారం శ్రీ నిత్య విజయ స్వామి వెళ్లే భక్తులకు సిద్దవటం పోలీస్ స్టేషన్ క్రాస్ వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం నాలుగో వారం ముగించుకున్న సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని వారి పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో శివాలయాల్లో పూజలు

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలోని పలు శివాలయాల్లో నాలుగోవ కార్తిక సోమవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాయపల్లి లో పార్వతీశ్వర స్వామి ఆలయంలో నిత్య శ్రీ నిత్య పూజ స్వామి ఆలయంలో జ్యోతి శివాలయం లో స్వామి ఆలయం కబీర్దేశ్వర స్వామి ఆలయంలో శ్రీ ఉమాదేవి సహిత నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో దర్శించుకొని పూజలు చేశారు. సిద్దవటం శ్రీ కామాక్షి సిద్ద కోటేశ్వర స్వామి ఆలయ స్థానిక ఆలయంలో సిద్దవటం ఎస్ఐ పెద్ద ఓబన్న రిటైర్డ్ ప్రిన్సిపల్ బండారు దంపతులు స్వామివారికి అభిషేకంతో తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శివాలయంలో వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు మహిళలు భక్తిశ్రద్ధల తో ఆలయాల్లో కార్తీకదీపం. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భక్తులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

'బాబుష్యూరిటి-భవిష్యత్తుకు గ్యారెంటీ' లో వరద

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టి బాబుష్యూరిటి-భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 30వ రోజు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి ప్రొద్దుటూరు మండలంలోని గోపవరం పంచాయతీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మేనిఫెస్టోను వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ సంక్షేమ పథకాల యొక్క ముందస్తు మేనిఫెస్టోను వివరించి రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే మహాశక్తి పథకం కింద 18సంవత్సరాలు నిండిన స్త్రీలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 అందచేస్తామని, అలాగే తల్లికి వందనం పథకం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు అందిస్తామ న్నారు. అదేవిధంగా దీపం పథకం కింద ప్రతి కుటుం బానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు. మహిళలకు బస్సు ప్రయాణం ఉచితంగా టికెట్‌లేని ప్రయాణం అని, అలాగే నిరుద్యోగులకు యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు అందిస్తామని చంద్రబాబు పేర్కొన్నారని తెలిపారు. ప్రజలందరు గమనించి రానున్న రోజుల్లో వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉందని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, యువనాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసంరఘురామిరెడ్డి, బచ్చలప్రతాప్‌తో పాటు టీడీపీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు

శివభక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : కార్తీకమాసం నాలుగవ సోమవారం కావ డంతో కాశీవిశ్వేశ్వర దేవాల యం నందు శివభక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేయడం పూర్వజన్మ సుకృత మని ఎన్ఆర్ఐ వైకుంట రాజు వెంకటరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట లోని కాశీవిశ్వేశ్వర దేవాలయం నందు వేకువజామునే మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు, అభిషేకాలు రుద్రాభిషేకం చేసి స్వామివారికి పెద్ద ఎత్తున మహిళలు దీపాలు వెలిగించి శివనామస్మరణతో శివాలయం మారుమోగేవిధంగా ఓం నమ:శివాయ అంటూ మహిళలు ప్రదక్షిణ చేశారు. భక్తులకు రాచపల్లెగ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ వైకుంటరాజు వెంకటరాజు వారి తల్లి విజయమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా శివాలయం నందు శివభక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. మండలంలోని పెద్ద ఎత్తున శివభక్తులు, పర్యాట కులు, పాదయాత్రకు పోయే భక్తులు, యాచకులు పాల్గొని స్వామి వారి ప్రసాదాన్ని ఆర గించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పుణ్యకార్యక్రమాలు చేయడం శుభసూచికమని కుటుంబ సభ్యులతో ఈ ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేయడం పుణ్యమని ఆకలిగొన్న వారికి అన్నం పెట్టడం పరమపుణ్యమని వారన్నారు. 12 గంటలకు వారి కుటుంబ సభ్యులైన వైకుంటరాజు వెంకటరాజు ధర్మపత్ని శ్రావణి, కుమారుడు పవన్, కుమార్తె దీపికవర్మ ఆధ్వర్యంలో ఈ అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి మండలంలోని రాచపల్లె గ్రామానికి చెందిన రాజులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు పందేటి నాగార్జునరాజు, రవిరాజు, నరేష్‌రాజు, లోకేష్‌రాజు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవకులకు స్ఫూర్తి పురస్కారాలు

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : మనిషి బ్రతికి ఉన్నంతవరకు అందరూ ఆదరిస్తారు, అభి మానిస్తారు. ప్రాణం ఎప్పుడై తే పోతుందో మరుక్షణమే స్మశానానికి తరలిస్తారు. కొందరు అభాగ్యులు, అనాధలు ప్రాణం పోయాక దహన సంస్కారాలకు నోచుకోక హాస్పిటల్ లో రోడ్ల పక్కన పడిఉంటాయి. అలాంటి వారిని వివేకానంద ఫౌండేషన్ సభ్యులు మాత్రం తమ దృష్టికి వచ్చిన పార్థివ దేహానికి శాస్త్రయుక్తంగా, సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహిస్తారు. అందుకు అయ్యే ఖర్చును సంస్థ సభ్యులు, దాతలు భరించి కార్యక్రమం నిర్వహిస్తారు. ఇలాంటి స్వచ్ఛంద సేవకులకు సోమవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో పోరుమామిళ్ళ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో స్ఫూర్తి పురస్కారాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్ర మాన్ని కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మా కళాశాలను ఎంచుకోవడం ఇక్కడి విద్యార్థుల అదృష్టం అన్నారు. గణిత ఉపాధ్యాయుడు లింగందిన్నె చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నా శిష్యుడు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి నిర్వహిస్తున్న వివేకానంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు సంతోషాన్ని కలిగిస్తోంది అన్నారు. సంస్థ గౌరవ సలహాదారుడు రాజోలి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నేను అన్న భావన ఎప్పుడైతే పోతుందో అప్పుడు సేవాభావం అలవరుతుంది అన్నారు. వివేకానంద ఫౌండేషన్ అధ్యక్షులు పాపిజెన్ని రామకృష్ణా రెడ్డి మాట్లా డుతూ ప్రతి విద్యార్థి యోగిలా, యోధుడిలాగా మారాలని ఆకాంక్షిం చారు. తాను చదువుకున్న ఈ కళాశాలలో కొందరినైనా సమాజసేవ వైపు అడుగులు వేయించాలని భావించి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆ తర్వాత సంస్థ అధ్వర్యంలో అంత్యక్రియలు చేయడానికి సహక రించిన 19 మందిని శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. యువతకు సమాజసేవ గురించి వ్యాసర చన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అసోసియేషన్ అధ్యక్షులు గురుమూర్తి, చెముదూరి వీరాస్వామి, సంస్థ ప్రతినిధులు ముత్తుముల రామతులసి, శ్రీనివాస రెడ్డి, శ్రావణి, ప్రసన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ కుటుంబాలకు వస్త్రాల పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని నగరిగుట్ట ప్రార్థనా మందిరంలో సోమవారం క్రైస్తవ కుటుంబాలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరిం చుకుని పారిశ్రామికవేత్త కోలా ప్రసాద్ ఆధ్వర్యంలో అందజేసిన నూతన వస్త్రాల ను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పౌరసరఫరాలశాఖ డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, 4వ వార్డు కౌన్సిలరు పార్నపల్లె కిశోర్, సిఎస్ఐ చర్చి ఫాదర్ చేతుల మీదుగా దైవ సేవకులకు అందజేశారు. కార్యక్రమంలో మత పెద్ద కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నే సీఎం కావాలి

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన జగనన్నే మళ్లీ సీఎం కావాలని ఎంపీపీ లక్ష్మీ గాయత్రి కోరారు. పులివెందుల నియోజక వర్గ వేంపల్లి పంచాయతీ పరిధిలోని 6వ సచివాలయ కేంద్ర పరిధిలో సంక్షేమ పథకాల బోర్డును సోమవారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాయ త్రి మాట్లాడుతూ వేంపల్లి 6 సచివాలయ పరిధిలో రూ.18.08 కోట్లు నిధులతో అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. గత టిడిపి అధ్యక్షుడు మాజీ సీఎం చంద్ర బాబు నాయుడు అందించిన పాలనకు గల వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించి చంద్రబాబు నాయుడు అబద్ధపు మాటలు చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు, మరి ముఖ్యంగా వాలంటీర్లు, గృహ సారథులు ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనకు గల తేడాను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనరు చంద్ర ఓబులరెడ్డి, ఈఓ పీ ఆర్ డి మల్లికార్జున్ రెడ్డి, జిల్లా యువజన కార్యదర్శి కసిరెడ్డి ఆది రెడ్డి, సచివాలయ కన్వీనర్లు సునీల్, నాగేష్,సచివాలయ కోఆర్డినేటర్ సుదర్శన్ రెడ్డి,వైయస్సార్సీపి నాయకులు ఎస్సీ సెల్ కన్వీనర్ ఎన్. జయరాములు, లక్ష్మీనారాయణ, సాయి సచివాలయ సిబ్బంది, వాలంటీరులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

గాలి వానకు దెబ్బతిన్న పాఠశాల

విశాలాంధ్ర -కడప : కొద్దిరోజుల క్రితం కురిసిన భారీ వర్షాలు, పెనుగాలులకు జిల్లాలో పంటలు, పండ్ల తోటలు, రోడ్లు, విద్యుత్ స్తంభాలేఅ భవనాలు కూడా కూలిపోయి దెబ్బతిన్నాయి కూలిపోయాయి. కడప నగరం మామిళ్లపల్లెలో ఉన్న ఓ పాఠశాల భవనంపై ఉన్న పాఠశాల భవనంపై ఇటీవల కురిసిన భారీ వర్షాలు గాల్లో చెట్టు కూలిపోవడం గాలికి పోవడంతో ఆ పాఠశాల బాగా దెబ్బతింది కడప నగరం మామిళ్ళపల్లి లో ఉంటున్న సెవెంత్ డే స్కూల్లో ఈ ఘటన చోటుచేసుకుంది. కారణంగా చెట్టు క్లాస్ రూమ్‌పై పడటంతో నష్టం జరిగింది. మేకులు రేకులు దెబ్బతిన్నాయి. కొన్ని గాలికి లేచాయి. దీంతో పాఠశాల గదులు బాగా దెబ్బ తినడం జరిగింది.

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి: సిపిఐ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి మునిసిపాలిటీ పరిధిలోని అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిఆర్ఓ వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని దాదాపు 1200 మంది నివాస స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న అందుకు సంబంధించిన నివాస స్థలపత్రాలు గాని స్థలాలు గాని చూపించకపోవడం దారుణం అన్నారు ఏ వార్డులో చూసిన అన్ని రకాలుగా అర్హులైన నిరుపేదలు నివాస స్థలాలు మంజూరు కాక బాడుగ ఇండ్లలో కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్న ఆ కుటుంబాలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం వారికి అనుకూలంగా వారి మాట వినే వాళ్లకు మాత్రమే నివాస స్థలాలు మంజూరు చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే గారు స్పందించి అర్హులైన పేదలందరికీ నివాస స్థలాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మురళి నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు రమేష్ అన్నమయ్య జిల్లా దళిత నాయకులు భాస్కర్ మహిళా సమైక్య జిల్లా నాయకురాలు అరుణ సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రతిభావంతులు ఎప్పుడూ ప్రత్యేకమే

విశాలాంధ్ర-రామసముద్రం: ప్రత్యేక ప్రతిభావంతులు ఎప్పుడూ ప్రత్యేకమని రామసముద్రం ఎంఈఓ లు హేమలత ఆంజనేయులు తెలిపారు సోమవారం స్థానిక ఉర్దూ పాఠశాలలోని ప్రత్యేక ప్రతిభావంతుల కేంద్రంలో కేక్ కట్ కట్ చేశారు అంతర్జాతీయ ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవం పురస్కరించుకొని వారికి ఉచితంగా భోజనం ప్లేట్లు స్థానిక తూర్పు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు హేమలత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభావంతులను సమాజంలో చిన్నచూపు చూడరాదని తెలిపారు. కార్యక్రమంలో రామసముద్రం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు ఎస్టియు నాయకులు కడియాల మురళి జాన్ సీఆర్పీలు అనిత సుధాకర్ రెడ్డి హరి దామోదర్ నాగరాజా శ్రీనివాసులు రామానుజులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సామాజిక పురస్కారం అందుకున్న మైనుద్దీన్

విశాలాంధ్ర-రాయచోటి టౌన్:హెల్పింగ్ హ్యాండ్స్ 7 వ వార్షికోత్సవమునకు తిరుపతి జిల్లా నందు ముఖ్య అతిధిగా ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ గారు విచ్చేసి రక్తదానం యొక్క ఆవశ్యకతా అలాగే రక్త దానం చేయడం వల్ల ఉపయోగాలు సేవా కార్యక్రమాలు హెల్పింగ్ హ్యాండ్స్ చేస్తున్న సేవా కార్యక్రమములను వివరించడం ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా సాధన అధ్యక్షులు చలని శ్రీనివాస్ మరియు హెల్పింగ్ హ్యాండ్స్ తెలుగు రాష్ట్రాల అధ్య క్షులు శివ రామ కృష్ణ చేతుల మీదుగా ఉత్తమ సామాజిక సేవా పురస్కారం 2023 అందుకోవడం జరిగింది. ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ మాట్లాడుతు ఇలాంటి మంచి వారు రావటం రానున్న రోజుల్లో మరింత సేవా కార్యక్రమములు చెయ్యటానికి రెట్టింపు శక్తి ని ఇస్తోంది అని అలాగే ఈ పురస్కారము రాయచోటి లో నీ స్వచ్ఛంధముగా రక్తదానం చేసిన ప్రతి వక్క రక్త దాత కి అంకితం అని పేర్కొన్నారు.

పాదయాత్రలో పాల్గొన్న చమర్తి జగన్ మోహన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం, హస్తవరం చెర్లోపల్లి గ్రామంలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయం నుండి తిరుమల వరకు శ్రీ శ్రీ దేవరకొండ భానుమూర్తి శర్మ 31వ తిరుమల మహా పాదయాత్ర లో భాగంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని కుక్కల దొడ్డికి 3 వ రోజుకి చేరుకోగా, భానుమూర్తి శర్మ బృందానికి మరియు భక్తులకు ఘన స్వాగతం పలికి అనంతరం భానుమూర్తి శర్మ కి దుశ్శాలవ కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు. అనంతరం భక్తులకు సంఘీభావంగా తన అనుచర గణంతో భారీగా పాల్గొని వారి వెంట పాదయాత్రలో పాల్గొనడం జరిగింది. అనంతరం చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో కుక్కల దొడ్డి పాఠశాల ఎదుట భక్తులకు, భక్తాదులకు సుమారు 8000 వేల మందికి అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టిడిపి నేతల ఓట్ల తొలగింపుకు వైకాపా కుట్ర

ఓటమి భయంతో వైసీపీ నాయకుల అడ్డదారులు - ఆర్డీవో కు బత్యాల ఫిర్యాదు

విశాలాంధ్ర-రాజంపేట : టిడిపి నేతల ఓట్ల తొలగింపుకు వైసిపి నాయకులు కుట్ర పన్నుతున్నారని, రానున్న ఎన్నికలలో ఓటమి భయంతో వైసీపీ నాయకులు అడ్డదారులు తొక్కుతు న్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల చెంగల్రాయుడు ఆరోపించారు. సోమవారం బత్యాల భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి మైనారిటీ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మరియు బూత్ కన్వీనర్ అయిన ఎస్.కె అబ్దుల్ కరీం ఓటరు లిస్టులో తన తండ్రి పేరు మార్చి తనను ఏజెంట్ గా కూర్చోనివ్వ కుండా వైసీపీ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బూత్ కన్వీనర్ సంతకం కూడా లేకుండా మార్పులు-చేర్పులను అధికా రులు ఎలా అంగీకరించారో తెలపాలని ప్రశ్నిం చారు. క్రియాశీ లకంగా వ్యవహరించే తమ కార్యకర్తలను ఎన్నికల వ్యవహారాల నుంచి దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని, తమను అడ్డుకునే కొద్దీ తాము మరింత ఉత్తేజంగా పుంజుకుంటామని ఆత్మ విశ్వాసం వ్యక్తం చేశారు. వైసిపి ఆటలు ఇక సాగవని రానున్నది టిడిపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

600 మంది డబుల్ ఎంట్రీలు

వైసీపీ నేతల వికృతి చేష్టలు మితిమీరు తున్నాయని, రాజంపేట పురపాలక పరిధిలోనే సుమారు 600 ఓటర్లకు డబుల్ ఎంట్రీలు చేశారని, అవన్నీ టీడీపీ నాయకులు, కార్యకర్తల వేనని బత్యాల తెలిపారు.

ఆర్డీవోకు బత్యాల ఫిర్యాదు

అబ్దుల్ కరీం తండ్రి పేరు మార్చడం, పట్టణ పరిధిలో డబుల్ ఎంట్రీలు పై పాత్రికేయుల సమావేశనంతరం కార్యకర్తలతో కలిసి బత్యాల ఆర్డిఓ రామకృష్ణారెడ్డికి ఫిర్యాదు చేశారు. డబుల్ ఎంట్రీలకు సంబంధించిన కొన్ని ఆధారాలు ఆర్డిఓకు చూపగా వీటిపై చర్యలు తీసుకుంటామని., ఓటర్ లిస్ట్ అవకతవకలపై ఆధారాలతో వస్తే పరిశీలించి ఖచ్చితంగా చర్యలు తీసుకుం టామని, సంబంధిత బూత్ లెవెల్ అధికారులను తొలగించడం జరుగుతుం దని ఆర్డీవో రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక సాధికారత బస్సు యాత్రను జయప్రదం చేయండి

శాసనసభ్యులు మేడా ఎమ్మెల్సీ పి.రామ సుబ్బారెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి

విశాలాంధ్ర -రాజంపేట:రాజంపేట పట్టణంలో వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక సాధికారత బస్సు యాత్రకు నియోజవర్గంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని రాజంపేట శాసన సభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, ఎమ్మెల్సీ, మాజీమంత్రి పి.రామ సుబ్బారెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి లు తెలిపారు. సోమ వారం రాజంపేట బైపాస్ లోని మేడా భవన్‌లో నిర్వహించిన మీడియా సమావే శంలో మాట్లాడుతూ వైసిపి పాలనలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల వారికి అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టా రని తెలిపారు. సంక్షేమ పథకాలు నవర త్నాలను మైనార్టీలు బీసీలు సద్విని యోగం చేసుకొని ఎంతో అభివృద్ధి చెంది తే ప్రతిపక్ష పార్టీ అయినటువంటి టిడిపి నాయకులు వైసిపి పాలనలో బీసీలకు, మైనార్టీలకు అన్యాయం జరిగిందని మీడియా సమావేశాలు నిర్వహించి విమర్శిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం వారికి ఎంత మాత్రం తగదని ఆరోపించారు. నిన్న కమలా పురం నియోజకవర్గంలో జరిగిన సామా జిక సాధికారత బస్సుయాత్రకు భారీ ఎత్తున జనం తరలివస్తే సభ ముగిసిన తర్వాత ఖాళీ కుర్చీలు ఫోటోలు తీసి కొన్ని పత్రికలు కొన్ని ఎలక్ట్రానిక్ మీడి యా ఛానల్లు దుష్ప్రచారం చేయడం అన్యాయం అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు హామీ ఇచ్చిన నవర త్నాలను అధికారంలోకి వచ్చిన తర్వాత సంపూర్ణంగా అమలు చేశారని తెలి పారు. మేనిఫెస్టోలను అమలు చేసిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. టిడిపి వారు ఉత్తుత్తి మేనిఫెస్టోను ప్రవేశపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించడం వారికి అలవాటై పోయిం దని ఎద్దేవా చేశారు. ఈ విషయాల న్నింటినీ రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తు న్నారని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఇంటికి పంపిస్తారని జోస్యం చెప్పారు.

ఆడుదాం ఆంధ్ర కిట్ల పంపిణీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రాకు పేరిట చేపట్టిన క్రీడలకు సంబంధించిన పరికరాలను (కిట్లు) సోమవారం జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య సచివాలయాల కార్యదర్శులకు అందజేశారు. ఎర్రగుంట్ల మండలంలోని 14 సచివాలయాలకు సంబంధించి క్రికెట్ కిట్లు పురుషులకు 28, మహిళలకు 14 మంజూరు కాగా షటిల్ బ్యాట్లు 84, వాలీబాల్ 42, టెన్నికాయిట్ 28 అందజేశారు. ఈ సందర్భంగా తమ్మిశెట్టి బాలయ్య మాట్లాడుతూ క్రీడాకారుల్లో ఉత్సాహం నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మీ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు మల్లు మోహన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

రూ.13లక్షలతో సిమెంట్ రోడ్డు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక నాలుగురోడ్ల కూడలి నుండి ఎర్రగుడిపాడు రస్తాలో దెబ్బతిన్న సిమెంటు రోడ్డు స్థానంలో రూ.13లక్షలు గడపగడపకు నిధులతో అక్కడ తాజాగా సిమెంటు రోడ్డు నిర్మించేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు ఈ విషయంపై మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి పురపాలిక అధికారులతో చర్చించారు. పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయడం ద్వారా ఆ ప్రాంత ప్రజలకు సౌకర్యం కల్పించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో కమీషనర్ జగన్నాథ్, ఏఈ సురేష్‌బాబు, ఆర్ఓ గంగిరెడ్డి, కాంట్రాక్టర్ రామచంద్రారెడ్డి ఉన్నారు. కాగా ఈ రోడ్డు సమస్యపై 4, 5 వార్డుల కౌన్సిలర్లు కల్లూరు చంద్ర ఓబుల్‌రెడ్డి, తుంగా వెంకటరామిరెడ్డి పలు దఫాలు పురపాలిక యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చిన విషయం అందరికీ తెలిసిందే.

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం

విశాలాంధ్ర-రామసముద్రం: కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని ఆ పార్టీ మదనపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు సింగం రామకృష్ణారెడ్డి తెలిపారు సోమవారం రామసముద్రంలో పర్యటిం చారు. పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు నూతనంగా రామసముద్రం మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడిగా ఖాదర్ భాషాను నియమించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తిరిగి కేంద్రంలో అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తుందని చెప్పారు. కార్యకర్తలు సమిష్టిగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు పార్టీఅధ్యక్షుడుగా ఖాదర్ భాషను నియమించినట్లు చెప్పారు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 30 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గం కిసాన్ మజ్దూర్ అధ్యక్షుడు గంగిరెడ్డి ఖాదర్ బాషా శ్రీదేవి ఈశ్వర్ కదిరప్ప తదితరులు పాల్గొన్నారు

గండికోట నిర్వాసితుల సమస్యలపై 'భూపేష్' పాదయాత్ర

పునరావాసాల్లో మౌలిక వసతులకై డిమాండు -బాధితులకు భరోసా ఇవ్వనున్న యువనేత

విశాలాంధ్ర -యర్రగుంట్ల : జమ్మల మడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధి కొండాపురం మండలంలోని గండికోట జలాశయం నిర్వాసితుల సమస్యల సాధనకై బాధితుల గుండెచప్పుడు విని వారికి భరోసా ఇచ్చేందుకు తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పాదయాత్రకు శ్రీకారం చుడుతున్నట్లు సమాచారం. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పునరావాస ప్రాంతాల్లో కాలినడకన తిరిగి క్షేత్రస్థాయి పరిస్థితులను కళ్లారా భూపేష్ చూడనున్నారు. ప్రాజెక్టు ముంపు కింద 22 గ్రామాలను అధికారులు జాబితాలో చేర్చారు. మొదటి విడతలో 14, రెండు, మూడు విడతల్లో 8 గ్రామాలను చేర్చారు. మొదటివిడత 14 గ్రామాల్లో 9096 మంది, రెండు,మూడు విడతల్లో 8 గ్రామాల్లో 8561 మందిని అర్హులుగా గుర్తించారు. వీరికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో పునరావాస ప్యాకేజీ కింద రూ.1.85 లక్షలు చెల్లించారు. 2019 ఎన్నికలకు ముందు టీడీపీ ప్రభుత్వం అప్పటి మంత్రి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి చొరవతో వీరికి మరో రూ.4.90 లక్షల ప్రకారం రూ.479 కోట్లు చెల్లించారు. అదేసమయంలో అప్పటి విపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో తాను అధికారంలోకి రాగానే పరిహారాన్ని రూ.10లక్షలకు పెంచుతానని హామీ ఇచ్చి ఉన్నారు. అయితే ఇప్పటి వరకు ఆ హామీ నెరవేరలేదు. అలాగే పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతులు కరువయ్యాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా సర్వేలో అర్హత ఉండి కూడా పేర్లు గల్లంతయిన వారు గ్రామానికి సుమారు 20 నుండి 30మంది వరకు ఉన్నారు. ఇలా పేర్లు గల్లంతయిన వారిని గుర్తించడానికి కేవలం కొండాపురం గ్రామంలో మాత్రమే రెండేళ్ల క్రితం సర్వే నిర్వహించారు. ఇక్కడ అదనంగా 547 మంది పేర్లు సప్లిమెంటరీ జాబితాలో చేర్చారు. మిగిలిన 21 గ్రామాల్లోని పేర్లు గల్లంతైన పరిహారం పొందని నిర్వాసితులు వందలాది మంది ఉన్నారు. వీరు ఏళ్లుగా పరిహారం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గత జులై 12న జరిగిన రాష్ట్రమంత్రి వర్గ సమావేశంలో గండికోట నిర్వాసితులకు రూ.454.6 కోట్ల పరిహారం ప్యాకేజీ మంజూరుకు ఆమోదం తెలిపింది. అయితే అందుకు సంబంధించి పంపిణీ ప్రక్రియ నేటికి కూడా ప్రారంభం కాలేదు. ఈ నేపథ్యంలో టీడీపీ ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వీలుగా కొండాపురం మండలంలో పాదయాత్రకు శ్రీకారం చుడుతున్నట్లు తెలుస్తోంది. పునరావాస కేంద్రాల్లో గుడి, బడి, మురుగుకాలువలు, విద్యుత్, తాగునీరు తదితర సమస్యల పరిష్కారాన్ని డిమాండ్‌చేస్తూ పాదయాత్ర కొనసాగనుందని ఆ పార్టీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఇటీవల తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జమ్మలమడుగు పర్యటనలో తాము అధికారంలోకి రాగానే ఈ ప్రాంతంలో పరిశ్రమలు నిర్మించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఉన్నారు.

విశాఖ తైకోన్ కూడలి సమస్యపై నిరసన

పిసి చైర్మన్ నాదెండ్లకు అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర-మదనపల్లి: పిసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను విశాఖపట్నంలోని శాంతియు తంగా నిరసన కూడా ప్రజలు పోలీసులు మనోహర్ శాంతి యుత నిరసనకు పోనివ్వకుండా నిలిపివేయడంతో మనోహర్ అక్కడికి వెళ్లి తీరాలని పట్టుబట్టడంతో జనసేన పార్టీ నాయకులుతో పాటు నాదెండ్ల మనోహర్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం జగన్ ప్రభుత్వంలో కనీసం ప్రజలు పడుతున్న బాధలను చూసి విపక్షాలు వాటిపై నిరసన తెలిపే హక్కు కూడా లేకపోవడం అనేది రాజారెడ్డి రాజ్యాం గాన్ని జగన్మోహన్ రెడ్డి అమలుపరుస్తున్న విధానాన్ని ప్రజలకి తేటతెల్లమయ్యాల కనిపిస్తుంది ప్రజలు మిమ్మల్ని ఇంటికి పంపించడానికి కచ్చితంగా రెడీగా ఉన్నారు .అలాగే జనసేన పార్టీ పిఏసీ చైర్మన్ నాదెండ్ల మోహన్ గారిని విడుదల చేసి ఆయనకు ప్రభుత్వం భే షరతుగా క్షమాపణలు తెలియజే తెలపాలని జనసేన పార్టీ తరపున మేము డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చర్చి నిర్మాణానికి ఎమ్మెల్యే విరాళం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని టిసుంకేసుల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చర్చి ప్రార్థనా మందిరం పనులకు స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి తనవంతుగా రూ.25వేలను విరాళంగా అందజేశారు. అంతకుముందు ఎమ్మెల్యేను ఈ ప్రాంతంలోని ఫ్లయాష్ (బ్రిక్స్ పరిశ్రమల నిర్వాహకులు కలుసుకొని తమ సమస్యలను విన్నవించారు.

ప్రజల విశ్వాసం కోల్పోయిన రాష్ట్ర ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే షాజహాన్ భాష

విశాలాంధ్ర-మదనపల్లి:అభివృద్ధి లేకపోవడంతో ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. సోమవారం ఆయన నిమ్మనపల్లి మండలంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగున్నర సంవత్సరాలలో రైతుల కోసం ప్రభుత్వం చేసిన శూన్యమన్నారు. అప్పు చేసి పప్పుకూడు తినిపిస్తున్నారని విమర్శించారు రాష్ట్రానికి రాజధాని లేదన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమన్నారు. ఆశలన్నీ ప్రభుత్వం తాకట్టు పెట్టిందని విమర్శించారు. ఇలాంటి ప్రభుత్వం మనకు అవసరం లేదని దాదాపు రాష్ట్ర ప్రజలు నిర్ణయించు కున్నారని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు నాయుడు అని ప్రజలు నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. రాజధాని నిర్మాణము మీ పిల్లల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అంతా చంద్రబాబు నాయుడు అని తెలిపారు. ఇది తెలియజేయడం కోసమే బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని ప్రజలు తీసుకొచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నవీన్ చౌదరి జయన్న రాజన్న రామకృష్ణ రెడ్డప్ప చంద్ర సింగ్ శ్రీపతి బాలస్వామి మరి కార్యకర్తలు పాల్గొన్నారు

నాదెండ్ల మనోహర్ అరెస్టు ప్రభుత్వానికే సిగ్గుచేటు

రాజంపేట జనసేన పార్టీ నియోజకవర్గ నేత యల్లటూరు శ్రీనివాస రాజు

విశాలాంధ్ర - రాజంపేట:జనసేన పార్టీ పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ అక్రమ అరెస్టు చేయడం ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటని రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నేత యల్లటూరు శ్రీనివాసరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాదెండ్లమనోహర్ అక్రమ అరెస్టును రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారని, ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా కూడా నిరసనల కార్యక్రమాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని ముందస్తు అరెస్టులు చేయడం, గృహనిర్బంధులు చేయడం, కార్యక్రమాలను అడ్డుకోవడం దారుణమని జనసేన పార్టీ నేత యల్లటూరు శ్రీనివాసరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాదెండ్ల మనోహర్ విశాఖ టైకూన్ కూడలి సమస్యపై శాంతియుతంగా నిరసన తెలిపేందుకు నోవాటెల్ హోటల్ నుండి బయలుదేరగానే పోలీసు అడ్డుకోవడం సమంజసం కాదన్నారు ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రతిపక్షాల పట్ల వ్యవహరిస్తున్న తీరు చాలా అమానుషంఅని దీన్ని నాదెండ్ల మనోహర్ అక్రమ అరెస్ట్ ను జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు, అక్రమంగా అరెస్టు చేసిన నాదెండ్ల మనోహర్‌ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షా లను ఎటువంటి కార్యక్రమాలను చేయకుండా పోలీసులను అడ్డు పెట్టుకుని ఆపాలనుకున్న అంతకుమించి ఉత్సాహంతో నిరసన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు.

పరిహారం పంపిణీకి చొరవ చూపండి

విశాలాంధ్ర-కొండాపురం: గండికోట ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురైన మొదటి విడత 14గ్రామాలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇవ్వాల్సిన అదనపు పరిహారం రూ.3లక్షల 25వేలు మరియు టి.అనంతపురం గ్రామానికి రూ.10లక్షల పరిహారం మిగతా సమస్యల పరిష్కారానికి వెంటనే చొరవ చూపి పరిష్కరించాలని కడప ఎంపీ అవినాష్‌రెడ్డిని కొండాపురం వైకాపా మండల కన్వీనర్ జగదీశ్వర్ రెడ్డి, పి.అనంతపురం పెద్దిరెడ్డి, ఓబన్నపేట ప్రతాప్‌రెడ్డి, చౌటపల్లె లింగేశ్వర్‌రెడ్డి, గండ్లూరు బాలనాగిరెడ్డిలు కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిహారం పంపిణీ కోసం అధికారులు ఇప్పటికే గ్రామాల్లో అక్విడెన్స్‌లపైన సంతకాలు తీసుకోవడం ప్రక్రియ జరిగిందని కానీ పరిహారంలో మాత్రం జాప్యం జరుగుతుండటంతో నిర్వాసితులు ఆందోళన చెందుతు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పరిహారం కోసం గతంలోనే అధికారులతో చర్చించడం జరిగిందని తొందర్లోనే పరిహారం పంపిణీ జరిగేటట్లు చర్యలు చేపడుతామని పేర్కొన్నారు.

ముంపు సమస్యలపై పాదయాత్ర

గండికోట ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురైన 22గ్రామాల సమస్యల పరిష్కారం కోసం 13వ తేదిన కొండాపురం మండలం ఎర్రగుడి గ్రామం నుండి ఉదయం 6గంటలకు జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి పాదయాత్ర చేస్తున్నట్లు తెలుగుదేశం నాయకులు, మాజీ ఎమ్మెల్సీ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాల యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు వైకాపా నాయకులు అధికారంలోకి రాగానే ముంపు పరిహారం రూ.10లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చారు. కానీ మొదటి విడత 14గ్రామాలకు ఇవ్వాల్సిన అదనపు పరిహారం ఇంతవరకు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఇదే కాకుండా పి.అనంతపురం గ్రామానికి ఇవ్వాల్సిన రూ.10లక్షల పరిహారం ఇవ్వడం లేదని, అదేవిధంగా అదనపు గెజిట్‌లో పేరు ఉన్న పరిహారం అందక ఇబ్బందులు పడుతున్న వారు చాలా మంది ఉన్నారని వివరించారు.

సుభాన్ భాషకు ఘన సన్మానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర ఉన్న సుభాన్ భాష కార్యాలయంలో వైసిపి నాయకుడు, వికాస్ విద్యాసంస్థల అధినేత, ఆంధ్రప్రదేశ్ హాకీ సెక్రెటరీ ఎస్.సుభాన్ భాష చేస్తున్న సేవలను అభినందిస్తూ, వారి అభిమానులు ఘనంగా భారీ గజమాలతో ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా అభిమానులు మాటాడుతూ విద్యావంతుడు, సామాజిక సేవారంగంలో, క్రీడా రంగం, విద్యా రంగం లోనే కాకుండా అన్ని విధాలుగా సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న సుభాన్ భాష అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయ మన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన బోరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి సోమవారం స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డిని కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి పదవిని కేటాయించడం పట్ల బోరెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను దుశ్శాలువలు, పూలమాలలతో సత్కరించి తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. షాహీద్, పార్టీ సీనియర్ నాయకులు దాసరి వెంకటశివారెడ్డి, తుమ్మలపల్లె రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-(బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలో ఉన్న బాలయేసు దేవాలయం నందు వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి 161మంది వృద్ధులకు పోరుమామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్‌నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డా.గీత, తోమస్‌రెడ్డి చిత్తా దంపతులు క్రిస్మస్, నూతన సంవత్సరాలను పురస్కరించుకొని ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. వాటిని సంస్థ ప్రతినిధులు జి.శ్రీకాంత్‌రెడ్డి, ఎల్.ప్రసాద్‌రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు రెవరెండ్, ఫాదర్ వసుపుల శ్యామ్, మరియు గ్రామ పెద్దలు పాల్గొని సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

విశిష్టమైనది కార్తీక వనభోజనం

విశాలాంధ్ర-రామాపురం : మాసాలలో కార్తీకమాసం ఎంత ప్రవిత మైనదో అదే మాసంలో వనభోజనాన్ని కూడా అంతే విశిష్టత ఉందనిదర్బార్ సాయి భక్తులు పేర్కొన్నారు మండ లంలోని నీలకంఠరావుపేట సమీపానగల దర్బార్ సాయి నగర్ అనంత ఆశ్రమంలో గల ఉద్యానవనంలో కార్తీక మాస నాలుగవ ఆఖరి సోమవారం సందర్భంగా విశేషంగా వన భోజన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అక్కడే గల ముక్త రామలింగేశ్వర స్వామికి బెంగళూరుకు చెందిన వేద పండితులు నరేంద్ర ఆచార్యులు దర్బార్ సాయి భక్తుల ఆధ్వర్యంలో నిర్వాహకులు ఘనంగా ఏర్పాట్లు చేశారు. వన మహోత్సవ విశిష్ట గురించి కార్తీకమాస పవిత్రతను దర్బార్ సాయి భక్తులు వివరించారు.

పరమ పవిత్రమైనది శివ అయ్యప్ప దీక్షలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రామాపురం : పరమ పవిత్రమైన వి శివ. అయ్యప్ప దీక్షలని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు మండలంలోని హరిహరా ఆలయంలో చివరి సోమవారం రేపు భక్తులు వైఎస్ఆర్పి నాయకుడు రెడ్డి నిర్వహించినమహా లింగేశ్వర అయ్యప్ప స్వామి విగ్రహాలకు శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీనారాయణ స్వామి నవగ్రహాలకు విశేషంగా పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అయ్య ప్ప భక్తులు రాతకాలమున ఆలయాన్ని శుద్ధిచేసి అనంతరం పంచామృత్ అభిషేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్ర మాలలో ఆయన పాల్గొన్నారు.శివ పూజల వలన దీక్షల వలన అన్ని ప్రాంతాలు సరువులు సుభిక్షంగా సస్య శ్యామలంగా ఉండాలని ఆ పరమశివుని ఆకాంక్షించారు ఆల యంలో అయ్యప్ప స్వామి భక్తులు హరిహరుల నామస్మ రంతో అయ్యప్ప పూజలను ఘనంగా నిర్వహించారు స్వామి యే శరణమయ్యప్ప అంటూ అభిషేకాలు పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ జనార్దన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ విష్ణు రెడ్డి జడ్పిటిసి రమణ సర్పంచులు నాగభూషణ్ రెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షులు పెద్దరెడ్డి సూరం సుబ్బారెడ్డి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ల రోడ్ల పరిశీలన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధి లోని బాకరాపురం నందు నిర్మాణదశలో ఉన్న సిమెంటు రోడ్లను సోమవారం వైసీపీ మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్రెడ్డి పరిశీలిం చారు. వారు పర్యటనలో భాగంగా ఆయన మొదట బాకరా పురం పరిధిలోని జమయ్యకాలనీని ఆయన మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డితో కలిసి పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా అక్కడి సమస్యలను ఆ ప్రాంత ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను ఎప్పటికప్పు డు పరిష్కరిం చాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం సిమెంటు రోడ్లను పరిశీలించి పనులు పటిష్టమైన నాణ్యతో కలిగి ఉండాలని గుత్తేదారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాజశేఖర్, మున్సిపల్ ఇంజనీరు సత్యానందరెడ్డి, టౌన్ప్లానింగ్ అధికారి అజయ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం జ్యోతి గ్రామపంచాయతీలో ఎలక్ట్రానిక్ ఈవీఎం ఓటింగ్ పై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు 2024 ఓటర్ల సవరణపై వినియోగ సవరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓటర్లకు ఏ ఎస్ ఓ శివప్రసాద్ ఎలక్ట్రాన్ ఓటింగ్ పద్ధతి పై ఈవీఎం లో ఓటింగ్ అవగాహన తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ అనురాధ వీఆర్వో శ్యాంబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

ముగిసిన కార్తీకమాసోత్సవాలు

విశాలాంధ్ర-పులివెందుల: కార్తీకమాసో త్సవాలు సోమవారంతో ముగిశాయి. నాలుగు వారాల పాటు సాగిన ఈ కార్తీకమాసోత్సవాలల్లో ప్రతి సోమవారం శివుడికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఏటా కార్తీకమాసం లో ప్రతి సోమవారం భక్తులు శివాల యాలకు వెళ్లి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో భక్తులు ప్రత్యేక పూజలతో పాటు వనభోజనాల కార్యక్రమా న్ని కూడా ఏర్పాటు చేశారు. పులివెందుల పట్టణ పరిధి లోని మిట్టమల్లేశ్వరస్వామి ఆలయం, మండల పరిధిలోని పంచలింగాలకోన, గూండాలకోన, అలాగే కనంపల్లె సమీపంలోని నామాలగుండు వద్ద వెలసిన సిద్ధలింగేశ్వ రాలయం, వేముల మండలంలోని నల్లచెరువు పల్లి సమీపంలో మోహనగిరిపై వెలసిన భైరవక్షేత్రం, వేంపల్లె పంచాయతీ పరిధిలో వెలసిన గవిమల్లేశ్వరాల యం, చక్రాయపేట మండలంలోని గండిక్షేత్రం లో వెలసిన శివాల యం, లింగాల మండలం పార్న పల్లె సమీపంలోని కోనమ ల్లేశ్వ రాలయం, తొండూరు మండల పరిధిలోని కన్యక చెలిమి, సింహాద్రిపురం మండలం రావులకొలను పంచాయతీ పరిధిలోని భానుకోట సోమేశ్వర క్షేత్రం తదితర ఆలయాలల్లో భక్తుల సందడి కనిపించింది.. కార్తీకమాసం అంటే భక్తులకు ఎంతో ఇష్టం, ఈ మాసంలో చాలా మంది భక్తులు శాఖాహార భోజనాలకే పరిమితమ వుతారు. ప్రతి సోమవారం శివాలయాల వద్ద చిరుదివ్వెలు వెలిగించారు. అజ్ఞానమనే చీకటి నుంచి వెలుగులు ప్రసరించాలని శివయ్యను భక్తులు వేడుకున్నారు. ఏడాదిపొడవునా కష్టాల నుంచి విముక్తి కల్పించాలని, ఆపదల నుంచి గట్టెక్కించాలని, కరోనా వంటి విపత్కర పరిస్థితులు దరిదాపుల్లోకి రాకుండా కాపాడాలని భక్తులు శివయ్యను వేడుకున్నారు.

జగన్ పాలనలో పోలీసులకే రక్షణ లేదు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: జగన్ పాలనలో పోలీసులకే రక్షణ లేదని మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులు వీధి రౌడీలా ప్రవర్తిస్తూ శాంతి భద్రతలకు తీవ్ర విఘాతం కలిగిస్తున్నారన్నారు. ప్రతిపక్షాల నాయకులపైనే దాడులు అనుకుంటే పోలీసులను కూడా వైసీపీ గూండాలు వదల్లేదు అన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఆంధ్రప్రదేశ్ లో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణిస్తాయని ఆయన వెల్లడించారు. వైయస్సార్ కడప జిల్లా చింతకొమ్మ దిన్నే పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ ఎస్ ఐ పై వైసీపీకి చెందిన గ్రావెల్ అక్రమ దారులు దాడి చేశారన్నారు. అలాగే ఈనెల ఎనిమిదో తేదీ శుక్రవారం ప్రొద్దుటూరు లో ఎస్సై హైమా వతిపై వైసిపి ఇసుకసురులు దాడి చేశార న్నారు. అదేవిధంగా కడపలో ఆదివారం రాత్రి సీఐ అనిల్ కుమార్ పై వైసిపి గుండాలు దాడులు చేసి గాయపరి చారన్నారు. ఇలా చెప్పు కుంటూ పోతే ఈ నాలుగున్నర వేల పాలనలో అనేక విధాలుగా దళితులు, మహిళలు, ప్రతిపక్ష పార్టీ నాయకులు, అలాగే పోలీసుల పైన దాడులు చేసిన సంఘటనలు కో కొల్లలుగా ఉన్నా యన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇలాంటి భౌతికదారులపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

డీజీపీని కలిసిన ఎమ్మెల్యే మేడా

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమయ్య జిల్లా రాయచోటి లో పలు పోలీస్ కార్యాలయాలను ప్రారంభోత్సవం చేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి రాజంపేట మార్గంలో విచేయుచున్న సందర్భంగా డిజిపి రాజంపేట పట్టణం వద్దకు చేరుకోగానే రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి పుష్ప గుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డిజిపితో మాట్లాడుతూ రాజంపేట పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మరియు నూతన డిఎస్పి భవన నిర్మాణ ఏర్పాట్లు జరిగేలా చూడాలని తెలిపారు.

ఆత్మహత్యలు వద్దు-పోరాడి సాధించుకుందాం: ఎస్టీయు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రభుత్వ నిరంకుశ విధానాలకు ఆత్మహత్యలు పరిష్కా రం కాదని, పోరాడి సాధించు కుందామని ఎస్టీయు జిల్లా అధ్యక్షు డు పి.రమణా రెడ్డి తెలిపారు. కడపలోని వివిఆర్ ఎస్టీయు భవన్ నందు నిర్వహించిన ఒక సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు మరియు విద్యారంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరితో అనంతపురం జిల్లా ఉపాధ్యాయుడు మల్లేశ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం బాధాకరమన్నారు. అధికారంలోనికి వచ్చిన వెంటనే సిపిఎస్ ను రద్దు చేసి, ఓపిఎస్ ను అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రిగారి హామీ అమలుకు నోచుకోకపోగా, గోరుచుట్టపై రోకటి పోటులా ప్రత్యామ్నాయంగా జిపియస్ ను అమలు చేస్తామని చెప్పి,అసెంబ్లీలో ఆమోదించడాన్ని ఉద్యోగ ఉపాధ్యాయులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. మల్లేశ్ లాంటి ఉపాధ్యాయులు చాలామంది పరోక్షంగా, ప్రత్యక్షంగా చాలా ఇబ్బందులు పడుతూ,పైకి చెప్పుకోలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ బతుకు వెళ్లదీస్తున్నా రన్నారు. జీతం ఎప్పుడు వస్తుందో తెలియదు, లోన్ కట్టమని బ్యాంకు వాళ్లు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్ప లేక, వాళ్లు వేసే పెనాల్టీలు కట్ట లేక నానాయాతనలు పడు తున్నారన్నారు. ఒక పక్క బోధనేతర కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఐదు తరగతులకు అన్ని సబ్జక్టులను ఒకే ఉపాధ్యాయుడు బోధిస్తూ, ఎలా నాణ్యమైన విద్యను అందించగలడో ఎవరూ ఆలోచించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై దృష్టి సారించి, ఇచ్చిన హామీ మేరకు ఓపియస్ అమలు చేసి, బకాయిలు చెల్లించడంతో పాటు, పెండింగ్ బిల్లులను ఖాతాలకు జమచేయాలన్నారు. లేకపోతే ఉద్యోగ ఉపాధ్యాయుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఉద్యోగుల విషయంలో నిరంకుశత్వాన్ని ప్రదర్శించిన కెసిఆర్ ఏమయ్యారో గుర్తెరగాలన్నారు. ఇదే వైఖరి కొనసాగితే త్వరలోనే భారీ ఉద్యమానికి శ్రీకారం చుట్టక తప్పదన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎం.డి. ఇలియాస్ భాష, రాష్ట్ర మునిసిపల్ విభాగం కన్వీనర్ టి.రవిశంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు కె.సురేష్ బాబు, ఎస్.మహబూబ్ భాష, సాధిక్ అలీ, సంజీవరాయుడు, అనిల్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యం: ఎంపీ

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజా సంక్షేమం వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్య మని కడప ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డి పేర్కొన్నారు. సింహాద్రిపురం మండల పరిధిలోని లోమడ, అంకాలమ్మ గూడూరు, బలపనూరు గ్రామాలల్లో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ విలేజ్ క్లినిక్లు, రైతు భరోసా కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలు, ప్రభుత్వ పాఠశాల, డిఅండ్ఎల్ సబ్ డివిజినల్ కార్యాల యాన్ని సోమవారం ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్నిరంగాల తరహాలో విద్యారంగానికి కూడా పెద్ద పీఠ వేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేసిన అన్ని రకాల సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి విశేష స్పందన రావడం తో జగన్ను మరోసారి ముఖ్యమంత్రి కావాలనే ఆకాంక్ష బలంగా ఉందని, ప్రజల ఆకాంక్ష తప్పక నెరవేరుతుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. కార్యక్ర మంలో ఓఎస్డీ అనిల్కుమార్రెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

16న టెన్నికాయిట్ క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర-పులివెందుల: రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో పాల్గొనడానికి వైఎస్ఆర్ జిల్లా జట్టును 16వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు కడప నగరంలో ఎంపిక చేస్తున్నట్లు ఉమ్మడి కడప జిల్లా టెన్నికాయిట్ కార్యనిర్వాహక కార్యదర్శి మంజు ఒక ప్రకటన లో తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాకు చెందిన 15 సంవత్సరాల నిండిన పురుష మహిళల క్రీడాకారులు ఈ ఎంపికలో పాల్గొనవచ్చని మంజు పేర్కొన్నారు.. డిసెంబర్ 28 29 30 తేదీలలో శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఎంపికైన క్రీడా కారులు పాల్గొనవలసి ఉంటుం దని ఒక ప్రకటనలో తెలిపారు..

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండు పల్లె మండల కేంద్రంలో సోమవారం అనుమానస్పదంగా వ్యక్తి మృతి చెంది నట్లు రాయచోటి రూరల్ సిఐ తులసిరామ్,ఎస్సై రామకృష్ణారెడ్డి లు తెలిపారు. సోమ వారం తెల్లవారు జామున రోడ్డు పక్కన మండల కేంద్రా నికి సమీపంలోని దూది హరిజన వాడ కు చెందిన వెంకటేష్ (35)మృతి శవా న్ని చూసి స్థానికులు సమాచారం ఇవ్వ డంతో తమ్ముడు ఆంజనేయులు ఫిర్యా దు మేరకు పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై రామ కృష్ణారెడ్డి తెలిపారు. వీఆర్వో పంచ నామా అనంతరం రాయచోటి ప్రభు త్వ ఆసుపత్రికి పోస్ట్ మార్టంల నిమిత్తం తరలించినట్లు తెలి పారు. తలకు బలమైన గాయాలతో ఉన్న వ్యక్తిని పరి శీలించి అనుమానస్పద మృతిగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.